## సిఎం మేడిగడ్డ ఆఫర్ తిరస్కరించిన బిజెపి

హైదరాబాద్, మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించడానికి మంత్రుల బృందంతో కలిసి వెళ్తున్నామని ప్రతిపక్షాలు కూడా తమతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు తెలంగాణ అసెంబ్లీలో సూచించారు. అయితే ఈ విషయంపై ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో మేడిగడ్డ వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలకు దూరంగా ఉంటామని స్పష్టం చేశారు. మాజీ సీఎం, ప్రస్తుత సీఎం మధ్య.. పంపకాల విషయంలో తేడాలు వచ్చాయని ఆరోపించారు. కేసీఆర్ నుంచి రావాల్సిన బ్యాలెన్స్ అమౌంట్ కోసమే సీఎం రేవంత్ మేడిగడ్డ నాటకం ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు ఏబీఎన్‌తో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయం మెదలు పెట్టాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తోందన్నారు. కొడంగల్, నారాయణ పేట్ ప్రాజెక్టుకు రూ.3వేల కోట్లు ఎలా కేటాయిస్తారు? అని ప్రశ్నించారు.


# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :308 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: మంగళవారం 13-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది...



నల్లగొండ : కాంగ్రెస్ సర్కార్ తీరుపై ప్రజాల్లో తిరుగుబాటు మొదలైంద'ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. జల హక్కుల కోసం రేపు కేసీఆర్ హాజరయ్యే ఛలో నల్గొండ సభ ఏర్పాట్‌లను జగదీశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.కేంద్రంతో కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందం చేసుకుంది. అందుకే రేవంత్ అప్పనంగా కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పారు. కాంగ్రెస్ అంటేనే మోసం.. నిండు సభలో అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటే. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే తామే తరిమేశాం అని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదు.? అక్కడ కేంద్ర బలగాలు ఎందుకు ఉన్నాయి..? అని ప్రశ్నించారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసింది. కేసీఆర్ బయలుదేరారు అనగానే కాంగ్రెస్ వాళ్లకు వెన్నులో వణుకు పుట్టి ఉంది.నల్గొండ, ఖమ్మం, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు, అన్నదాతలు సభకు భారీగా హాజరయ్యారు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలై ఉన్నారు జగదీష్ రెడ్డి. సభ చరిత్రలో నికిచిపోయేలా ఉ ంటుందన్నారు. అన్నదాతలు పార్టీలకు భారీగా తరలి వస్తున్నారు...ఇది రైతు గర్జన సభ అని అన్నారు. రైతులు పిడికిలి బిగిస్తే ఎంత పెద్ద పార్టీ అయినా భస్మం అవుతోంది. తమ కళ్ల ముందే నీళ్లు పోతుంటే రైతులు తట్టుకోలేక పోతున్నారని చెప్పారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు కేసీఆర్ సభకు వస్తున్నట్లు చెప్పారు జగదీష్ రెడ్డి.

## మంత్రి కోమటిరెడ్డి 'చెప్పు' వ్యాఖ్యలపై హరీశ్ రావు ఆగ్రహం..

హైదరాబాద్: కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు (హరీష్ రావు) ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లగొండలో బీఆర్ఎస్ సభ పెట్టడంతోనే.. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పజెప్పడంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సత్యదూరమైన ప్రజెంటేషన్ ఇచ్చారని. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి కలుగజేసుకుని మాట్లాడుతూ.. ఏపీ సీఎం జగన్ స్టేట్‌మెంట్ విన్నతర్వాత కేసీఆర్ తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు నల్లగొండ ప్రజలు చెప్పుతో కొట్టినట్లు సమాధానమిచ్చారని చెప్పారు. దీంతో మంత్రి వ్యాఖ్యలపై హరీశ్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు.పదేండ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తిపై అలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాహుల్ గాంధీని చెప్పుతో కొడతామని తాము అనలేమా అని ప్రశ్నించారు. అమేథీలో రాహుల్‌ని కూడా ప్రజలు చెప్పుతో కొట్టినట్టేనా అని నిలదీశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సభాపతి ఏకపక్షంగా మంత్రి అవకాశం



ఇవ్వడం తగదని ఉంది. మంత్రి క్షమాపణలు చెబితేనే తాను మాట్లాడుతానని పట్టుబట్టారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ రికార్డుల నుంచి మంత్రి వ్యాఖ్యలను తొలగించినట్లు ప్రకటించడంతో హరీశ్ రావు తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## షర్మిల సంచలన వ్యాఖ్యలు!

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నేతలపై తీవ్ర విమర్శలు, ఘాటు వ్యాఖ్యలు చేసేవారిలో పర్యాటక శాఖ మంత్రి, నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా ఒకరు. ఇప్పటివరకు చంద్రబాబు, కళ్యాణ్‌లపై తీవ్ర విమర్శలు చేస్తూ వస్తున్న రోజా ఇప్పుడు షర్మిలపై విరుచుకుపడుతున్నారు. ఈ నేపథ్యంలో రోజాకు పీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ మంత్రులకు పట్టిన గతే వచ్చే ఎన్నికల్లో రోజాకు కూడా పడుతుందని షర్మిల హెచ్చరించారు. నియోజకవర్గంలో రోజా దోపిడీని కూడా జబర్దస్తీగా ఉన్నట్లు షర్మిల ప్రదర్శించారు. రాత్రికి రాత్రే కొండలు మాయమవుతున్నాయని. వెల్, మట్టి, ఇసుక, ఆఖరికి చిన్నచిన్న ఉద్యోగాల్లో గ్రామాలకు కమీషన్లు తీసుకుంటున్నారని. హౌసింగ్ స్కీంలో రూ.కోట్ల స్కామ్ చేశారు ధ్వజమెత్తారు. వెంచర్లు వేయాలంటే రియల్టర్లు రోజాకు కప్పం చెల్లించాల్సిందేనని షర్మిల ప్యాకేజీ. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల నుంచి నెలవారీ ముడుపులు అందుకుంటున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై పిచ్చివాగుడు వాగితే తెలంగాణలో బీఆర్ఎస్ మంత్రులకు పట్టిన గతే రోజాకు కూడా పడుతుందనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. నగరి ఎమ్మెల్యే రోజా ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారు. నోరుంది కదా అని పరేసుకో వద్దని. గతంలో రోజాను 'ఐరన్ లెగ్' అని పిలిచేవారని ఎద్దేవా చేశారు. అప్పట్లో రోజా తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని ఎంతలా దూషించారో ప్రజలకు ఇంకా గుర్తు చేశారు. నగరి నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేస్తే రోజా, ఆమె అన్న, భర్తలకు ప్లాట్లయినా ఇవ్వాలి, లేదంటే కప్పమైనా కట్టాలని షర్మిల దుస్తులు ఇవ్వాలి. పేదలకు ఇచ్చే ఇళ్లు, ఉద్యోగాల్లోనూ ఆమె కమీషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రోజాతో చెప్పుకునే స్థితిలో తాను లేనన్నారు.




మరమగ్గాలకు విద్యుత్తు ఛార్జీలు తగ్గించమని కార్మికులు గగ్గోలు పెడుతున్నా రోజా చెవికెక్కదా అంటూ నిలదీశారు. కిందటి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగనన్న తప్పారని షర్మిల ఏర్పాటు. ఆ తప్పులు ఎత్తి చూపుతున్నానని, చెల్లెలన్న ఇంగితం లేకుండా రోజాలాంట వారి చేత తనను తిట్టిస్తున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడ బిడ్డనైన తనను, తన కుటుంబాన్ని, తన వాళ్లను సామాజిక మాధ్యమాల్లో అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఇంట్లో అక్కాచెల్లెళ్లు, అమ్మలు లేరా అని వైసీపీ నేతలను నిలదీశారు. ఇలాంటి నియమాలు మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతకదన్నారు. ఈ నేపథ్యంలో రోజాపై షర్మిల వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి

## కన్యాశుల్కం స్ఫూర్తితో కర్ణాటక సిఎం అడుగులు



బెంగళూరు:ఆధునిక సాహిత్యానికి వేగుచుక్క గురజాడ.కొత్తపాతల మేలుకలయికతో తెలుగువారి మత్తువదల గొట్టిన భావ విప్లవకారుడు గురజాడ.తనకి అవసరమైన సాహిత్యాన్ని ఆ తరమే సృష్టించుకొంటున్న సూక్తికి "కన్యాశుల్కం" ప్రత్యక్షనిదర్శనం. సాంఘిక నాటకాలు, స్వతంత్ర నాటకాలు, సామాజిక సమస్యగల నాటకాలు లేని లోటును "కన్యాశుల్కం" పూరించింది.కన్యాశుల్కం తెలుగుజీవనాన్నీ, వాతావరణాన్నీ,మనుషుల శ్వాసనిశ్వాసాల్నీ, ఆంతరిక వ్యధల్నీ, భ్రష్టు పట్టిన మానవస్వభావాలనీ ఆవిష్కరించే మొదటి సాంఘికనాటకం. కన్యాశుల్కం తెలుగు వారినే కాదు కన్నడిగులకు కూడా స్ఫూర్తినిచ్చింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య కన్యాశుల్కం స్ఫూర్తిగా ప్రకటన చేశారు. కర్ణాటక అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలకు ముందు సీఎం సిద్ధరామయ్య రైతు సంఘాల నేతలతో సమావేశం అయ్యారు. వ్యవసాయ రంగానికి కేటాయింపులపై సీఎం వారితో చర్చించారు. వివిధ పథకాల అమలు, ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. సేద్యాన్ని నమ్ముకున్న రైతులను పెళ్లి చేసుకున్న అమ్మాయిలు ఇష్టపడడం లేదని కర్ణాటక రైతులు వాపోతున్నారు. దీంతో 45 ఏళ్లు వచ్చిన యువ రైతులు అవివాహితులుగానే మిగిలిపోతున్నారని తెలిపారు. సేద్యాన్ని నమ్ముకున్న రైతులను పెళ్లి చేసుకున్న అమ్మాయిలు ఇష్టపడడం లేదని కర్ణాటక రైతులు వాపోతున్నారు. దీంతో 45 ఏళ్లు వచ్చిన యువ రైతులు అవివాహితులుగానే మిగిలిపోతున్నారని చెప్పారు. అన్నదాతలకు కుటుంబ జీవితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రైతు సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందిస్తూ.. యువ రైతును పెళ్లి చేసుకునే అమ్మాయికి రూ.5 లక్షల నగదు ప్రోత్సాహకం అందించారు. సోమవారం రైతు సంఘాలతో జరిగిన భేటీలో సీఎం సిద్ధరామయ్యకు తమ డిమాండ్ వినిపించారు.కర్ణాటక అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలకు ముందు సీఎం సిద్ధరామయ్య రైతు సంఘాల నేతలతో సమావేశం అయ్యారు. వ్యవసాయ రంగానికి కేటాయింపులపై సీఎం వారితో చర్చించారు. వివిధ పథకాల అమలు, ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై రైతు సంఘాల నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు సంఘంలో పౌష్టికాహారం పెంపుదల, నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయ అధికారుల నైపుణ్యాల పెంపుదలకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కోరుతున్నానే సేద్యాన్ని నమ్ముకుని, ఏటా లక్షలు ఆర్జిస్తున్నా యువ రైతులకు పెళ్లి కావడం లేదని సీఎం సిద్ధరామయ్యకు తెలిపారు. ఈ పరిస్థితిని తప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రైతును పెళ్లి చేసుకునే అమ్మాయికి ప్రభుత్వం ప్రోత్సాహక ప్రోత్సాహం ప్రకటించాలని.

## వైసీపీ మంత్రి సంచలన వ్యాఖ్యలు!



అమరావతి,2014లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధానిగా అమరావతికి తాము అనుకూలమే అని వైసీపీ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే 2019లో అధికారం లోకి వచ్చాక మూడు రాజధానులంటూ ప్లేటు ఫిరాయించింది. ఇందులో భాగంగా విశాఖపట్టణాన్ని కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించారు. మూడు రాజధానులకు అనుకూలంగా ఏపీ ప్రభుత్వం తెచ్చిన జీవోలు చెల్లవని ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపైనా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. . రాజధాని అమరావతిపై తరచూ వైసీపీ ముఖ్య నేతలు, మంత్రులు వివాదం వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. అది ఒక కులానికి మాత్రమే రాజధాని అని.. అమరావతి కాదు.. భ్రమరావతి అని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రమే రాజధాని అని కామెంట్లు చేస్తున్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఏపీ జలవనరుల శాఖ మంత్రి, సత్తెనపల్లి వైసీపీ శాసనసభ్యుడు అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఏపీ రాజధాని అమరావతే అని ఆయన స్పష్టం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. కోర్టులో స్టే తొలగిన వెంటనే ఏపీకి మూడు రాజధానులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో అంబటి రాంబాబు వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. నిజానికి అమరావతిపై తీవ్ర వివాదం వ్యాఖ్యలు చే స్తున్నవారిలో మొదటి నుంచి అంబటి రాంబాబు కూడా ఉంటున్నా రు. అలాంటి అంబటేనికి ప్రస్తుత ఏపీ రాజధాని అమరావతే అని చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. అంబటి నిర్వహిస్తున్న సత్తెనపల్లి నియోజకవర్గం.. రాజధాని అమరావతి ఉన్న తాడికొండ నియోజకవర్గం పక్కనే ఉంది. . ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో రాజధాని ప్రాంత ఓటర్లకు వ్యతిరేకంగా ఓటు వేయకుండా ఉండేందుకు అంబటి ప్రస్తుతానికి ఏపీ రాజధాని అమరావతే అని వ్యాఖ్యలు చేసి ఉంటారని చెప్పారు. నిజానికి రాజధానిని లేకుండా చేసిన వైసీపీ నేతలకు ఈసారి ఎన్నికల్లో గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉండొచ్చనే అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అంబటి ప్రముఖ వ్యాఖ్యలు సంతరించుకున్నాయి. కాగా టీడీపీ జనసేన పొత్తులపైనా అంబటి రాంబాబు హాట్ కామెంట్స్ చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లది అపవిత్ర పొత్తు అని ఉంది. ప్రతిపక్షాల్లో గందరగోళ పరిస్థితి. జనసేన పార్టీ పొత్తు టీడీపీతోనా, బీజేపీతోనా అని ప్రశ్నించారు.

## కెఆర్ఎంబిపై అసెంబ్లీలో తీర్మానం

హైదరాబాద్,ఫిబ్రవరి12 కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించ బోమంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. చేసిన తప్పును సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. అసెంబ్లీలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ నీటి హక్కులను వదులుకునే మనిషి కాదన్న సంగతి ప్రజలందరికీ తెలున్నారు. జలాల సాధన కోసమే తెలంగాణ ఉద్యమం చేశామని, కాబట్టి నీటి హక్కుల విషయంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీ పడబోదని తేల్చి చెప్పారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాజెక్టులను ధారాదత్తం చేసి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై లేనిపోని ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పచెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ శాసన సభ, మండలిలో తీర్మానం తీసుకరావాలని, తమ పాపాలను ప్రక్షాళన చేసుకోవాలని చెప్పారు. తెలంగాణ హక్కుల విషయంలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## రాజయ్య రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకం

జనగామ,ఫిబ్రవరి12: తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటకొండ రాజయ్య రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఆయనను గత పాపాలు వెన్నాడుతున్నాయి. కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగా లబ్దిపొందాలనుకున్న ఆయనకు సొంత నియోజకవర్గంలో గతంలో మహిళలను వేధించిన వ్యవహారం వెన్నాడుతోంది. ఆయనను కాంగ్రెస్‌లోకి రానీయవద్దని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో రాజకీయంగా ఇక ఆయన చాప్లర్ క్లోజ్ అయినట్లేనని అంటున్నారు. దీంతో రాజయ్య పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైంది. అటు కాంగ్రెస్‌లోకి వెళ్లలేక, బిఆర్ఎస్‌లో కొనసాగలేక ఇక నామమాత్రంగా ఉండే పరిస్థితులు దాపురించాయి. ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన రాజయ్య.. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ లో రాజయ్య చేరికకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. గత ఏడాది డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజయ్యకు గులాబీ పార్టీ టికెట్ ఇవ్వకుండా కేటాయించారు. టికెట్‌కు బదులు రాష్ట్ర రైతుబంధు చైర్మన్ పదవి ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి కావడంతో రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారం కోల్పోవాల్సి వచ్చింది. టికెట్ రాకపోవడంతో తాటికొండ రాజయ్య వరంగల్ ఎంపీ కోసం ప్రయత్నాలు చేశారు. ఎంపీ టిక్కెట్ రాదని తెలుసుకున్న రాజయ్య బీఆర్ఎస్ పార్టీ, పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ లపై ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా రోజు ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని చెబుతానని రాజయ్య మీడియాతో చెప్పారు. ఇంతలో సీన్ రివర్స్ అయ్యింది. ఞరాజయ్యను కాంగ్రెస్ పార్టీలో తీసుకోవద్దని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని ఆయా మండల పార్టీ అధ్యక్షులు అధిష్టానానికి విన్నవించుకున్నారు. అంతటితో ఆగకుండా రెండురోజుల క్రితం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ లోని కాంగ్రెస్ భవన్ ఎదుట ఆందోళన చేశారు. కామాంధుడైన రాజయ్యను ఎట్టి పరిస్థితుల్లో పార్టీలోకి తీసుకురావద్దని అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహలతో రాజయ్య మంతనాలు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి ఒకే చెప్పారు. అయితే నియోజకవర్గ కాంగ్రెస్



నేతల నుంచి వ్యతిరేకత ఎదురవడంతో పాటు వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు రాజయ్య పై విముక్త వ్యక్తం చేస్తున్నారు. అయినా రాజయ్య తన ప్రయత్నాలను ఢిల్లీ కేంద్రంగా కొనసాగించిన ఢిల్లీ పెద్దలు మొహం చాటేసినట్లు సమాచారం. దీంతో రాజయ్య రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ ఉద్యమం ఎగిసి పడుతుండడంతోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరిగే పరిస్థితి లేకపోవడంతో అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తాటికొండ రాజయ్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ లో చేరారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల తో పాటు 2014, 2018 ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నుండి గెలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో రాజయ్య తొలి ఉపముఖ్య మంత్రి పదవి వరించింది. అయితే కొద్ది రోజులకే వివిధ ఆరోపణలు ఎత్తడంతో పార్టీ అధినేత కేసీఆర్ రాజయ్య పదవికి రాజీనామా చేయించారు. దీంతో రాజయ్య ఎమ్మెల్యేకే పరిమితమయ్యారు. రాజయ్య పై సొంత పార్టీకి చెందిన మహిళ లైంగిక ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి వరంగ్ల లోక్‌సభకు పోటీచేయాలనుకున్నా పరిస్థితి ప్రతికూలంగా మారింది.

## సంపాదకీయం

**మంగళవారం 13-02-2024**

# భారతరత్నాలతో పెరిగిన బిజెపి గౌరవం !

ఈయేడు భారతరత్నలు ప్రకటించిన ఐదుగురూ విభిన్న పద్దతుల్లో దేశానికి ఎనలేని సేవలు అందించిన వారే. వారిని గుర్తించకున్నా..వారి గౌరవానికి ఎక్కడా లోటు లేదు. అయితే భారతరత్నలు ఇచ్చి గౌరవిం చుకోవడం ద్వారా వారి సేవలను మననం చేసుకునే అవకాశం వచ్చింది. ఇది ఓ రకంగా మోడీ దూరదృష్టి కి నిదర్శనంగా చూడాలి. పివి నరసింహారావు ప్రధానిగా దేశ గమనాన్ని గతిని మార్చారు. ఇవాళ మనం ఆర్థిక సంస్కరణలతో ప్రపంచం ముందు తల ఎత్తుకుని తిరుగుతున్నామంటే ..అందుకు పివి దక్షతే కారణం. కానీ ఆయనను గుర్తించడంలో సోనియా నయకత్వం అంగీకరించలేదు. పదేళ్లపాటు యూపిఎ పాలన ఉన్నా..పివిని ఏనాడూ స్మరించలేదు. పివిని బతికి ఉండగానే అవమానించిన ఘనత సోనియా నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీది. ఆయన మరణిస్తే అవమానకరంగా వ్యవహరించిన దుర్మార్గాన్ని ప్రజలు అప్పుడే మరచిపోలేదు. ప్రధానిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న పివి చనిపోతే ఎంత దారుణంగా వ్యవహరించి, ఆయన భౌతిక కాయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి కూడా తీసుకుని రాకుండా చేశారు. హైదరాబాద్‌కు తిప్పిపంపారు. ఇంతటి ఘోరాన్ని చేసిన కాంగ్రెస్ ఆ తరవాత అంతకుమించిన ఫలితాలన్ని అనుభవించింది. పుట్టగతులు లేకుండా పోయింది. ఈ సందర్భంలో ఆలస్యంగా అయినా పివిని గౌరవించిన ఘనత బిజెపికి, ప్రధాని మోడీకి దక్కుతుంది. ఆయన సేవలను స్మరించుకునే అవకాశాన్ని ప్రజలకు ఇచ్చింది. అయితే పివికి భారతరత్న ఇవ్వడం వెనక బిజెపి రాజకీయం ఉందని కొందరు చెప్పవచ్చు. అయినా పివిని గౌరవించడం అంటే భారతదేశాన్ని గౌరవించుకోవడం అన్నది వారు గుర్తించాలి. పివి చేసిన సేవలకు ఎంతటి ఉత్తమ పురస్కారం ఇచ్చినా తక్కువే. అయితే కొందరు చెబుతున్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా బలపడేందుకు బిజెపి చేస్తున్న యత్నాలు ఫలిస్తాయా అన్నది రేపటి ఎన్నికల ఫలితాలను బట్టి తేలనుంది. ఇండియా టుడే సర్వే ప్రకారం తెలంగాణలో బిజెపికి నాలుగు సీట్లలో 3 వస్తాయని పేర్కొంది. ఇక ఎపిలో టిడిపి బలం పుంజుకుంటుందని సర్వే తేల్చింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే టిడిపికి 17 ఎంపి సీట్లు వస్తాయని తెలిపింది. అలాగే బిజెపి మరోమారు కేంద్రంలో అధికారంలోకి వస్తుందని కూడా తెలిపింది. ఇదంతా కూడా పివికి భారతరత్న ఇవ్వడానికి ముందే జరిగిన సర్వే. అయితే కాంగ్రెస్ మరింతగా బలహీన పడడం, ఇండియా కూటమి లుకలుకలతో ఒక్కొక్కరే జారుకోవడంతో కాంగ్రెస్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే. ఈ క్రమంలో తాజాగా ప్రకటించిన భారతరత్న పురస్కారాలు బిజెపికి మేలు చేస్తాయనడంలో సందేహం లేదు. పివి లాంటి వారిని భారతరత్నతో గౌరవించిన వారికి మేలు జరిగితే తప్పులేదు. అయోధ్య రామాలయ నిర్మాణం, భారతరత్నలు బిజెపి పట్ల సానుకూలత పెంచే అవకాశం ఉంది. ఏదైనా బిజెపి మాత్రమే చేయగలదన్న భావన ప్రజల్లో ఇప్పుడు బలంగా ఉంది. ప్రధానంగా పివికి భారతరత్న ప్రకటించడంతో తెలుగు రాష్ట్రాల ప్రజల్లో ఆనందాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పివికి ఇచ్చిన గౌరవంతో ప్రజల్లో బిజెపి పట్ల సానుకూ లత వ్యక్తం అవుతోంది. అలాగే స్వామినాథన్‌కు భారతరత్న కూడా మేధావుల్లో అద్భుత స్పందన వస్తోంది.రామాలయం తరవాత తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో బిజెపి పట్ల సానుకూల ధోరణి ప్రదర్శించే లా చేస్తున్నాయి. అద్వానీకి భారతరత్న కూడా చాలామందిలో ఆనందం వ్యక్తం అయ్యింది. చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రకటించడంతో జాట్లలో కూడా ఆదరణభావం పెరిగింది. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఏలుబడిలోనే కొంత గౌరవం పెరిగిందని చెప్పాలి. భారతరత్న పౌరపురస్కారాల ప్రారంభం తరువాత, మొట్టమొదటి భారతరత్న గౌరవం 1954లో నోబెల్ పొందిన శాస్త్రవేత్త సి.వి. రామన్‌కు దక్కింది. ఆ తరువాత, జాతీయోద్యమ కాలానికి చెందిన అనేకమంది ప్రముఖులకు, వివిధరంగాల మేధావులకు భారతరత్నలు ఇచ్చారు. వాజపేయి ప్రధానిగా ఉన్న కాలంలో సంగీతకళాకారులు పండిట్ రవిశంకర్, బిస్మిల్లా ఖాన్, భీమ్ సేన్ జోషి, అస్సాం ప్రజానాయకుడు గోపినాథ్ బోర్డోలోయి, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్, సంపూర్ణ విప్లవ వాది జయప్రకాశ్ నారాయణ్.. తదితరులకు భారతరత్నలు అందాయి. నరేంద్రమోదీ తొలి పాలనలో వాజపేయి, మదన్‌మోహన్ మాలవీయకు భారతరత్నలు ఇచ్చారు. మాలవీయ జాతీయోద్యమ కాలపు ఉన్నతాశయాలు కలిగిన వ్యక్తి. ప్రణబ్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదిగిన వారే. తాజాగా కర్పూరీ ఠాకూర్‌లను కూడా బీజేపీ భారతరత్నలతో సత్కరించింది.ఇక లాల్ కృష్ణ ఆద్వానీకి కూడా మొన్ననే భారతరత్నను ప్రకటించారు. రామాలయ ఉద్యమంలో ఆద్వానీ ముఖ్యపాత్ర వహించారు. మోదీ లేకపోతే రామాలయం సాధ్యమయ్యేది కాదన్న అభిప్రాయాన్ని ఎవరూ కాదనలేరు. నిరాడంబరత, నిజాయితీ, సిద్ధాంతనిబద్ధత కలిగిన కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడంలో కూడా ఔచిత్యం ఉంది. దేశ సమాజంలో, ప్రజాజీవితంలో గుర్తింపు పొందినా రత్నాలు రానివారు ఎందరో. అందులో కొందరికైనా గుర్తింపు దక్కిందంటే అది బిజెపి చలవే. తమ జీవితాచరణ ద్వారా జనజీవితాన్ని, చైతన్యాన్ని మెరుగు పరచడానికి, మొత్తంగా సమాజగమనాన్ని ముందుకు నడపడానికి తోడ్పడినవారు ఎందరో ఉన్నారు. సమష్టి, సహకార జీవితాన్ని, శాంతి సామరస్యాలను, ఉదాత్తమైన విలువలను స్ఫురింపజేసేవారు స్ఫూర్తిదాతలు. అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ, వ్యక్తిత్వంలో,చిత్తశుద్ధిలో అందరికీ ఆమోదయోగ్యులుగా ఉండేవారు జాతి ఇచ్చే ఉన్నత గౌరవానికి అర్హులు. గౌరవప్రతిష్ఠలకు సంబంధించి భారతరత్నాలను చూసినప్పుడు దేశం గౌరవం పెరుగుతుంది. కొందరికి అప్పనంగా భారతరత్నలు ప్రకటించారు. వారి పేర్లు ప్రకటించి వారిని తక్కువ చేసుకోవడం సరికాదు. కానీ తాజాగా ప్రకటించిన ఐదుగురు భారత రత్నాల్లో నిజమైన రాత్నాలని చెప్పకతప్పదు.

# అమెరికా అధ్యక్ష బరిలో యువత ఏరీ ?



అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఎప్పుడు జరిగినా యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఆసక్తిగా ఉంటుంది. అయితే...దశాబ్దాల కాలంగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎప్పుడైనా...ఎవరైనా యువ నాయకుడు పోటీ చేస్తాడా..? లేదా..? అనే విషయంలో ప్రపంచ దేశాలు ఎదురు చూస్తూనే ఉన్నాయి. ఆ ఎదురు చూపులు అడియాసలైపోతున్నాయి.అమెరికా ఎన్నికలను గుర్తించే అవకాశాలు.. అక్కడ వయస్సు పైబడినవారే తప్ప...యువతరం అగ్రపీఠాన్ని అధిరోహించే దరిదాపుల్లో కూడా ఎక్కడా కనిపించడం లేదు. ప్రపంచ దేశాలను పాలించే స్థాయికి యువతరం ఎప్పుడు ఎదుగుతుందా అని విశ్వవ్యాప్తంగా ఎదురు చూస్తుంటే.. అందుకు భిన్నంగా అగ్రరాజ్య ఎన్నికలు జరుగుతుండటం ఇప్పుడు ప్రధానమైన చర్చకు దారితీసింది.తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో అభ్యర్థులు శరవేగంతో తమ గెలుపు ఓటములపై ??కసరత్తు ముమ్మరం చేశారు. ఇదిలా ఉంటే%ౌ%పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పీఠాన్ని అధిరోహించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. అయోవా రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు న్యూ హ్యాంప్‌షైర్ రాష్ట్ర ప్రైమరీలోనూ మెజారిటీతో గెలవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ట్రంప్ వరుసగా రెండు రాష్ట్రాల్లో గెలిస్తే దేశాధ్యక్షుడు రిపబ్లికన్ పార్టీ నామినేషన్ ఆయననే వరించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ (డెమోక్రటిక్ పార్టీ)తో డొనాల్డ్ ట్రంప్ తలపడటం ఖాయమవుతుంది. అధ్యక్ష పదవికి బైడెన్ (81), ట్రంప్ (77) వంటి వృద్ధ సింహాలు తప్ప మరో గతి లేదా అని మెజారిటీ అమెరికన్ ఓటర్లు ఇప్పుడు మదనపడుతున్నారు.అధ్యక్ష పదవికి నామినేషన్ కోసం పోటీపడిన అభ్యర్థుల్లో ముగ్గురు ఇప్పటికే తప్పుకోవడంతో రిపబ్లికన్ పార్టీలో పోటీ అంతా ట్రంప్, భారత సంతతికి చెందిన నిక్కీ హెలీ మధ్యనే కేంద్రీకృతమైంది. భారత సంతతికే చెందిన మరో అభ్యర్థి వివేక్ రామస్వామి, న్యూజెర్సీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ, ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్‌లు బరినుంచి వైదొలగిన సంగతి తెలిసిందే. రామస్వామి, డిశాంటిస్‌లు ట్రంప్‌కు తమ మద్దతు ప్రకటించారు. క్రిస్టీ మాత్రం మొదటి నుంచి ట్రంప్‌ను వ్యతిరేకించడంతో ఆయన మద్దతుదారులు నిక్కీ హేలీ వైపు మొగ్గు చూపించే అవకాశాలున్నాయి.ఇదిలా ఉండగా, న్యూ హ్యాంప్ షైర్ గవర్నర్ సునును మద్దతు ఉన్న హేలీ ఆ రాష్ట్ర ప్రైమరీలో ట్రంప్‌నకు గట్టి పోటీ ఇవ్వనున్నాడు. ఇక్కడ కూడా అయోవాలో మాదిరిగా ట్రంప్ గెలిస్తే, పోటీ నుంచి తప్పుకోవలసిందిగా హెలీపై ఒత్తిడి పెరగడం ఖాయమనిపిస్తోంది. న్యూ హ్యాంప్‌షైర్‌లోని కుగ్రామం డిక్స్ విల్‌నాచ్‌లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో హేలీయే గెలుపొందాడు. ఆ గ్రామంలో మొత్తం ఆరుగురు ఓటర్లు హెలీకే ఓటు వేశారు. వీరిలో నలుగురు రిపబ్లికన్ పార్టీ ఓటర్లుగా నమోదు కాగా, మిగిలిన ఇద్దరు తటస్థ ఓటర్లు. ఆరుగురు ఓటర్ల పోలింగ్ ప్రక్రియ కవరేజికి 60 మందికి పైగా విలేకరులు.సాండర్స్ చాలా పాతవాడు. అలాగే బైడెన్, ట్రంప్ కూడా. అమెరికా 2024 సార్వత్రిక అధ్యక్ష ఎన్నికలకు ఇద్దరు రిపబ్లికన్ అభ్యర్థులు తమ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ఉండేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అధ్యక్షుడు జో బైడెన్ డెమొక్రాటిక్ పార్టీ వ్యూహాత్మక నామినీగా ఉండగా, అనేక మంది థర్డ్ పార్టీ ఆశావహులు పోటీలో చేరారు.మాజీ అమెరికా అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన డొనాల్డ్ ట్రంప్ నాలుగు క్రిమినల్ కేసుల్లో తన నేరారోపణలను ఎదుర్కొన్నాడు. మాజీ అమెరికన్ అధ్యక్షుడు రిపబ్లికన్‌లలో తన ప్రజాదరణను పెంచుకోవడానికి, అలాగే అవసరమైన నిధులను సేకరించడానికి తన శక్తిమేరకు ప్రయత్నించాడు. మళ్లీ ఎన్నికైతే, తన శత్రువులపై ప్రతీకారం తీర్చుకుంటానని ట్రంప్ ప్రమాణం చేశాడు. అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో ఇమ్మిగ్రేషన్ విధానాన్ని విధించడం వంటి ఇతర భారీ మార్పులను తీసుకు వస్తానని ట్రంప్ వాగ్దానం చేశాడు. ఒబామా కేర్ హెల్త్ ఇన్సూరెన్స్‌ను తొలగిస్తామని, చైనాతో వాణిజ్యంపై కఠిన ఆంక్షలు విధిస్తామని కూడా డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రజలకు హామీ ఇస్తున్నారు.జో బైడెన్, ఇప్పటికే అమెరికా అధ్యక్ష పీఠంపై ఉన్నాడు. తన వయస్సు, పేలవమైన ఆమోదం రేటింగ్‌ల గురించిన ఆందోళనల మధ్య, పదవిలో మరో నాలుగు సంవత్సరాలు తనకు సత్తువ ఉందని ఓటర్లను ఒప్పించేందుకు సర్వశక్తులను ఒడ్డుతున్నాడు. అయితే...ట్రంప్‌ను ఓడించగల ఏకైక డెమొక్రాటిక్ అభ్యర్థి అతనేనని బైడెన్ మిత్రపక్షాలు చెబుతున్నాయి.ఉక్రెయిన్‌పై రష్యా దాడికి పాశ్చాత్య ప్రభుత్వాల ప్రతిస్పందనకు బైడెన్ నాయకత్వం వహించాడు. ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధంలో ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిలబడ్డాడు. పారిశ్రామిక అమెరికా ఉత్పత్తిని పెంచడానికి భారీ ఆర్థిక ఉద్దీపన ప్రారంభించాడు. అయినప్పటికీ ఓటర్ల నుండి ఆశించినంతగా గుర్తింపు పొందలేకపోయాడు. బైడెన్ ఇమ్మిగ్రేషన్ పాలసీ రిపబ్లికన్‌లతో పాటు డెమొక్రాట్‌ల నుండి పెద్ద ఎత్తున విమర్శలకు దారితీసింది. ఆయన పాలనలో అమెరికా-మెక్సికో సరిహద్దు దగ్గర వలసదారులు రికార్డు స్థాయికి చేరుకున్నారు.ఈ పరిస్థితులలో అమెరికా అధ్యక్ష ఎన్నికల ముంగిట్లో వుంది.

# జనరిక్ మందులపై మెడ్‌ప్లాస్ కీలక దృష్టి

హరిద్వార్ : ప్రముఖ ఔషద ఉత్పత్తుల రిటైలర్ చెయిన్ మెడ్‌ప్లాస్ హెల్త్ సర్వీసెస్ జనరిక్ ఉత్పత్తుల రంగంలో విస్తృత అవకాశాలపై కీలక దృష్టి కేంద్రీకరించింది. తన ఉత్పత్తులను పోర్టుపోలియోను పెంచుతోన్నట్లు ప్రకటించారు. అదే విధంగా కొత్త స్టోర్ల ఏర్పాటులోనూ వేగాన్ని పెంచుతున్నట్లు చూపించారు. హరిద్వార్‌లో అకూమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ జైంట్ ఎండి సందీప్ జైన్‌తో కలిసి మెడ్‌ప్లాస్ హెల్త్ సర్వీసెస్ ఎండి, సిఇఒ గంగడి మధుకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తమ 706 ఔషదాల్లో 550 కూడా జనరిక్ ఉత్పత్తులే మధునకర్ రెడ్డిని కలిగి ఉంది. ఇందులో 450 మెజారిటీ ఉత్పత్తులను అకూమ్స్‌తో కాంట్రాక్ట్ డ్రగ్ మానుఫాక్చరింగ్స్ (సిడిఎంఎస్) ఒప్పందం ద్వారా తయారు చేస్తున్నామని తెలిపారు. తమ సొంత నెట్‌వర్క్‌లో ఇంతక్రితం బ్రాండెడ్, జనరిక్ ఉత్పత్తులపై కనీసం 10 తగ్గింపు ధరలను పెంచామని.. ఇటీవల దీన్ని 20 శాతం తగ్గించామని.. మెడ్‌ప్లాస్ బ్రాండ్ ఉత్పత్తులపై 80 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామన్నారు. తమ ఉత్పత్తులు 70 శాతం అవసరాలను తీర్చగలవన్నారు. ఇతర దిగ్గజ ఫార్మా విక్రయ సంస్థలు కూడా జనరిక్ ఉత్పత్తుల గురించి మాట్లాడుతున్నాయని ఆయన చేశారు. దీని ద్వారా గడిచిన ఆరు నెలల్లో 26.2 లక్షల రూపాయలకు దాదాపు రూ.140 కోట్లు ఆదా అయింది. సరసమైన ధరలో విస్తృత శ్రేణిలో నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందించారు. కొత్తగా తాము కేరళ, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌లకు విస్తరిస్తున్నట్లు గంగడి మధుకర్



రెడ్డి. వచ్చే ఏడాది కాలంలో కొత్తగా 600 స్టోర్లను తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెడ్‌ప్లస్ అమ్మకాల్లో 7-8 శాతం ఆన్‌లైన్‌లో అమ్మకాల ద్వారా చేకూరుతుంది. హైదరాబాద్‌లోని 12 డయగస్టిక్ కేంద్రాలు బాగా పని చేస్తున్నాయి. ఇప్పటికీ పైలట్ ప్రాజెక్టులోనే ఇవి నడుస్తోన్నవి. మెడ్‌ప్లస్ ప్రతి నెలా కోటి మంది వినియోగదారులకు సేవలందిస్తోంది.

# ఫెడరలిజం పరిరక్షణ!

న్యూఢిల్లీ, కేరళ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత విధానాలకు వ్యతిరేకంగా కేరళ ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు దేశ రాజధానిలో చేసిన ధర్నా ఫెడరలిజం పరిరక్షణకు జరుగుతున్న పోరాటంలో ముఖ్యమైన ఘట్టంగా గుర్తించవచ్చు. పన్ను వాటాను నిరాకరించడం, గ్రాంట్లు నిలిపివేయడం, రుణ పరిమితిని తగ్గించడం వంటి ప్రభుత్వ దురుద్దేశపూరిత చర్యలను ధర్నా ద్వారా ఎండగట్టారు. ఈ ఆందోళన ద్వారా బిజెపి యేతర ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలపై మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షపై దేశవ్యాపిత చర్చ ముమ్మరమైంది. కేంద్ర-రాష్ట్ర సంబంధాలను కాపాడుకోవడం, రాష్ట్రాలకు సమాన హోదా కోసం, సమాఖ్య నిర్మాణాన్ని పరిరక్షించడం కోసమే ఈ పోరాటమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తమ లక్ష్యాన్ని స్పష్టం చేశారు. 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే భావనపై ఆధారపడిన ప్రజాస్వామ్యం 'యూనియన్ ఓవర్ స్టేట్స్' అనే అత్యంత అప్రజాస్వామిక పరిస్థితిలోకి నెట్టబడుతున్నదన్న ఆయన విమర్శ అక్షర సత్యం. అయితే, దీన్ని ఉత్తర-దక్షిణ సమస్యగా చిత్రీకరించేందుకు ప్రధాని యత్నించడం బాధ్యతారాహిత్యమే!ఇబ్బందులు, కేరళ ప్రభుత్వ సొంత ఆదాయం ఎన్నో అనూహ్యంగా పెరిగింది. కేంద్రం దెబ్బ తిన్నప్పుడు కూడా కేరళలో ఆర్థిక స్తబ్ధత లేదు. అభివృద్ధి పథకాలను అమలు చేసేందుకు రుణాలు తీసుకోకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారు. కేరళ జిఎస్‌డిపి దాదాపు రూ.11 లక్షల కోట్లు. రుణ పరిమితుల కారణంగా కేరళలో 10 శాతం నష్టపోతోంది. పన్ను ఆదాయంలో ఉత్తరప్రదేశ్‌కు 100కి 46, బీహార్‌కు 100కి 70 ఇస్తే, కేరళకు 100కి 21 మాత్రమే ఇచ్చారు. ఇది వివక్ష కాదా? పన్నుల్లో వాటాను 3.89 శాతం నుంచి 1.92 శాతం తగ్గించడం వల్ల కేరళకు అపార నష్టం వాటిల్లింది. కేంద్రం వివక్షను, రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపుతూ కేంద్రానికి లేఖలు రాసినా, వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. కేరళ విపత్తును ఎదుర్కొంటున్న తరుణంలోనూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యతిరేక చర్యలు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 8న జరిగిన ధర్నాకు 'ఇండియా' వేదిక లోని డిఎంకె, ఆప్, నేషనల్ కాన్ఫరెన్స్ తదితర పార్టీలు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు పాల్గొని సంఘీభావం తెలపడం ముదావహం.రాష్ట్ర జాబితాలో శాంతిభద్రతలు సహా వ్యవసాయం, ఇంధనం, ఆరోగ్యం, విద్య, సహకారం వంటి రాష్ట్రాల అధికారాలను హరించివేసే చట్టాలను కేంద్రం ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర




ప్రభుత్వాలను లొంగదీసుకోవడానికి, హింసించడానికి గవర్నర్ల వ్యవస్థను దుర్వినియోగం చేస్తోంది. రాజ్యాంగం ప్రకారం, భారతదేశం రాష్ట్రాల యూనియన్. కానీ బిజెపి మోడీల దృష్టిలో రాష్ట్రాలు లేవు. యూనియన్ మాత్రమే ఉంది. 'రాష్ట్రాలు జోలె పట్టి కేంద్రాన్ని దేబిరించాలని వారు కోరుకుంటున్నారు. అలా ఎన్నటికీ జరగనివ్వరాదు. మోడీ రాష్ట్రాలను మున్సిపాలిటీలుగా భావిస్తున్నారని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ విమర్శ సత్యదూరం కాదు. విద్యా హక్కులను, భాషా హక్కులను, చట్టబద్ధమైన హక్కులను ఇలా లాక్కుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల మంత్రులను, నాయకులను కేంద్ర దర్యాప్తు సంస్థలు వేటాడుతున్నాయి. గతంలో ఎవరైనా నేరారోపణలు వచ్చినప్పుడు దాన్ని కూలంకషంగా విచారించి దోషిగా తేలి జైలుకెళ్లేవారు. కానీ, ఇప్పుడు ఆ వ్యక్తిని ముందుగా అరెస్ట్ చేసి జైల్లో పెడతారు. ఆ తర్వాత కేసు పెడతారు. ప్రభుత్వాలను కూలదోస్తారు. తాజాగా, వారు జార?ండ్ ముఖ్యమంత్రిని అరెస్టు చేశారు. రేపు ఒక ముఖ్యమంత్రినో మంత్రులనో అరెస్టు చేయవచ్చు. అటు ఆర్థికంగా ఇటు చట్టపరంగా అటు గవర్నర్‌లను, కేంద్ర దర్యాప్తు సంస్థలను సాధనగా చేసుకుని ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్న ఈ పరిస్థితిని వ్యతిరేకిస్తూ రాష్ట్రాలన్నీ ఒక్క తాటిపైకి రావాలి. అన్ని రాష్ట్రాలను సమానంగా గౌరవించే కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు మతతత్వ ప్రభుత్వ కూటమిని ఓడించాలి.

# మాఘమాసం... మంచి తరుణం।

తిరుమల,మాఘం...శుభ ముహూర్తాల మాసం. అందుకే అందరూ ఈ మాసం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు.వివాహం... ప్రతి ఒక్కరి జీవితంలో అపురూపమైన వేడుక. అందుకే కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ భావిస్తుంటారు. పిల్లల తల్లిదండ్రులైతే మంచి ముహూర్తంలో మూడుముళ్లు వేయించాలని భావిస్తుంటారు. అందుకోసం అవసరమైతే నెలల తరబడి వేచి చూస్తుంటారు. మాఘమాసం విశిష్టత: మాఘమాసం తెలుగు సంవత్సరంలో పదకొండవ నెల. చంద్రుడు మఖ నక్షత్రంతో కూడుకున్న మాసం కాబట్టి ఇది మాఘమాసం అయింది. ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి ప్రీతిప్రథమైనది.హిందువులకు కార్తీక మాసంలో పెట్టే దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉందో.. మాఘమాసంలో చేసే స్నానానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంది.'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించి.. క్రతువులు నిర్వహించే వారు కనుక ఈ మాసం మాఘమాసమైంది. మాఘ స్నానం పవిత్రస్నానంగా భావిస్తారు. మాఘస్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. మృకండుముని మనస్వినిల మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారుడైన మార్కండేయుని అపమృత్యువును తొలగించిందని పురాణ కథనం.నదీ స్నానం అర్ఘ్యం:మాఘమాసంలో ఈ స్నానాలకు అధిష్ఠానదైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాపవినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నానం చేసేటప్పుడు 'దు:ఖ దారిద్య్ర నాశాయ, శ్రీ విష్ణోతోషణాయచ! ప్రాత:స్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం!' అని చేసిన తరువాత 'సవిత్రేప్రసవిత్రేచ! పరంధామజలేమమ! త్వత్తేజసా పరిభ్రష్టం,పాపం యాతు సహస్రదా!' అని చదవాలి. సూర్య భగవానునికి ఆర్ఘ్యమివ్వాలి. స్నాన సమయంలో 'ప్రయాగ'ను స్మరిస్తే ఉత్తమ ఫలం లభిస్తుందని విశ్వాసం. మాఘ పూర్ణిమను' మహామాఘం ' అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. ఈ రోజున సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకమంటారు.

# అనూహ్యంగా పెరుగుతున్న గ్రాఫ్

అమరావతి,విభజన తరవాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందన్న పాయింట్ మీదే కాంగ్రెస్ తన ప్రచారాన్ని ఉధృతం చేస్తోంది. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టాక కాంగ్రెస్ అనూహ్యంగా పోటీలోకి దూసుకుని వచ్చింది. బిజెపిపట్ల వైయస్ఆర్‌సిపి, తెలుగుదేశం వైఖరి ఏమిటి అనేదాన్ని బట్టి ఆ పార్టీల పట్ల కమ్యూనిస్టుల వైఖరి ఉంటుంది. అదే సమయంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తుంటే రాజీ పడకుండా కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. దీంతో ఎపిలో రాజకీయాలు క్రమంగా మారుతున్నాయి. బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తే కమ్యూనిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ప్రకటించరు. వారు ఖచ్చితంగా కాంగ్రెస్‌తో కలసి పోరాడుతారు. అలాగే వైసిపి కూడా ఒంటరి పోరుకు దిగుతోంది. అప్పుడు త్రిముఖ పోరు సాగనుంది. గత అనుభవ పాఠాల కారణంగా కమ్యూనిస్టులు టిడిపిని కూడా దూరం పెట్టనున్నాయి. నూతన ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టాలని సిపియం నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఇండియా కూటమిలో భాగంగా కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలసి పోవడం ఖాయం కానుంది. రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం కూడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడటంలో మోడీకి ఏమీ తీసిపోవటం లేదు. అదానీ, అంబానీల స్థావరంగా ఎపి మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమై పోయింది. అలాగే మన రాష్ట్రానికి చెందిన పలు కార్పొరేట్ శక్తులు జాతీయ స్థాయికి ఎదిగాయి. వారికీ కార్మికోద్యమాల పొడగిట్టడం లేదు. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడం ద్వారా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే ప్రయత్నాల్లో అధికార వైసిపి ఉందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తూనే ఉన్నారు. పైకి ఏమి చెప్పినా అసలు రహస్యం అదే. ఉద్యోగులలో అసంతృప్తి లేదని, కమ్యూనిస్టులు ఇంకా ఎక్కడ ఉన్నారని చెప్తున్న వారే పనికట్టుకొని కమ్యూనిస్టులపై పథకం ప్రకారం దాడి చేస్తున్నారంటేనే వాస్తవమేమిటో అర్థమవుతుంది. ఆర్థిక సంస్కరణలు ఊపుగా వున్న కాలంలో కమ్యూనిస్టులు బలహీనపడ్డారు. కాని ఇప్పుడు ఒకదాని వెంట ఒకటిగా ఆర్థిక సంక్షోభాలు పెట్టుబడిదారీ వర్గాన్ని చుట్టుముట్టాయి. అనేక దేశాల్లో ప్రజా ఉద్యమాలు పెరుగుతున్నాయి. పాలకులు మారిపోతున్నారు. కార్పొరేట్ శక్తులు ఈ ప్రమాదాన్ని గుర్తించి రాజకీయాలపై తమ పట్టును పెంచాయి. ఈ క్రమంలోనే మరోసారి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి తెరలేపారు. మారుతున్న పరిస్థితులను గుర్తించడానికి ఈ పార్టీలు నిరాకరిస్తున్నాయి. మొండిగా అధికారాన్ని కాపాడుకోవటానికి పెత్తందారీ, నిరంకుశ పోకడలు అనుసరిస్తున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం ప్రజలపై బలమైన ముద్ర వేసింది. తమ రాజకీయ ప్రాబల్యం కోసం మతోన్మాద ఎజెండాను రుద్దాలని శతవిధాల ప్రయత్నిస్తున్నారు. బిజెపి కేంద్ర నాయకులు సైతం దిగి దీనికి ఊతం ఇస్తున్నారు. గుడిని, గోపురాలను, రథాలను, కట్టడాలను వివాదం చేసి మత విద్వేషాలను పెంచాలని చూసారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతున్నాయి. బిజెపి విచ్ఛిన్న రాజకీయాలకు సవాలుగా నిలబడింది కమ్యూనిస్టులే. అందుకనే మతోన్మాద శక్తులకు కమ్యూనిస్టులంటే కడుపు మంట. అటు కార్పొరేట్ ప్రయోజనాలు, ఇటు మతోన్మాద బిజెపి ఒత్తిళ్ళు కమ్యూనిస్టులపై దాడికి ఉసిగొల్పుతున్నాయి. బిజెపి ద్రోహంపై ఒక్కసారి కూడా నోరు విప్పని జగన్ మోహన్ రెడ్డి పనిగట్టుకొని కమ్యూనిస్టులపై దాడికి దిగారు. నేరుగా కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరు కాబట్టి అప్రతిష్టపాలైన తెలుగుదేశంతో ముడిపెట్టి కమ్యూనిస్టుల ప్రతిష్టను మసకబార్చాలనే ప్రయత్నం వైయస్ఆర్‌సిపి చేస్తున్నది.రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి, తెలుగుదేశం పార్టీలు ఒకరి పొడ అంటే మరొకరికి గిట్టనట్లుగా కనిపిస్తుంటుంది. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానికి ధారాదత్తం చేస్తున్నది. సహకార చెక్కర, పాల సంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి రావటం లేదు. ప్రత్యేక హోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. ఎవ్వరు అధికారంలో ఉన్నా ఈ విధానాలపై పోరాటంలో కమ్యూనిస్టులు ముందున్నారు. వివిధ వర్గాలు, తరగతులు చేస్తున్న పోరాటాలకు అండగా ఉంటున్నారు. అదే కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు పోరాటాలు చేస్తుంటే వైయస్ఆర్‌సిపికి కంటగింపుగా వుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అనూహ్యంగా దూసుకుని రావడంతో కమ్యూనిస్టులు కూడా రేపటి ఎన్నికల్లో కలసి పోరాడడం ఖాయం కానుంది.

# అవినీతిపరుల 'అమృతకాలం' నడుస్తోంది

న్యూఢిల్లీ,దేశంలో అవినీతిపరుల 'అమృతకాలం' నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. దిల్లీలోని 'ప్రగతి మైదాన్ టన్నెల్' లోపాలపై ఓ కథనాన్ని ఉటంకిస్తూ.. 'ఎక్స్' వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 'రూ.777 కోట్లతో నిర్మించిన ప్రగతి మైదాన్ టన్నెల్ ఒక్క ఏడాదిలోనే పనికిరాకుండా పోయింది. అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎ÷-లానింగ్'తో కాకుండా 'మోడలింగ్'తో ముందుకెళ్తున్నారు. మరోవైపు.. ఈడీ, సీబీఐ సంస్థలు అవినీతిపై కాకుండా ప్రజాస్వామ్యంపై పోరాడుతున్నాయి' అని ఆరోపించారు. సెంట్రల్ దిల్లీని నగర తూర్పు ప్రాంతాలతో అనుసంధానం చేస్తూ.. 'ప్రగతి మైదాన్ ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిట్ కారిడార్ ప్రాజెక్ట్' చేపట్టారు. ఇందులో భాగంగా 1.3 కి.మీ. పొడవైన సొరంగం, ఐదు అండర్‌పాస్‌లు నిర్మించారు. 2022 జూన్‌లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అయితే, టన్నెల్‌లో నీళ్లు నిలిచిపోవడం, పగుళ్లు రావడం వంటి అనేక లోపాలు వెలుగుచూశాయని.. పనుల్లో జాప్యం, నిర్వహణ లేమి కారణంగా సమస్యలు తలెత్తినట్లు దిల్లీ ప్రజాపనుల విభాగం(పీడబ్ల్యూడీ) పేర్కొంది. రూ.500 కోట్లు జమ చేయాలని, వెంటనే డిజైన్‌ను సరిదిద్దడంతో పాటు మరమ్మతులు ప్రారంభించాలని 'ఎల్ అండ్ టీ'కి నోటీసు జారీ చేసింది.

# ఖమ్మంపై కన్నేసిన రేణుకాచౌదరి

ఖమ్మం, లోక్‌సభ ఎన్నికలకు మరో రెండు నెలల సమయం ఉంది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు రానున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో సీట్లు ఆశిస్తున్న నేతలు మెల్లగా తమ స్థానాలను పదిలపర్చుకునే ఎత్తుల్లో ఉన్నారు. ప్రధానంగా ఖమ్మం సీటు కోసం పలువురు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరి మరోమారు పోటీకి ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మంలో పాగా వేయాలని బిఆర్ఎస్ కూడా ఉత్సాహంగా ఉంది. ఇక్కడ పోటీకి కమలం పార్టీ కూడా రంగం సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుముఖ పోటీకి అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎంపి నామా నాగేశ్వర రావు, బిజెపి నుంచి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది ఈ క్రమంలో గతంలో ఎప్పుడు లేనంతగా ఖమ్మంలో రాజకీయ వేడి పుడుతోంది. అలాగే కమ్యూనిస్టులు కూడా మళ్లీ రంగంలోకి రావడంతో పొత్తులో భగంగా వారు కూడా సీటును డిమాండ్ చేసే పరిస్థితి ఉంది. అసెంబ్లీ ఫలితాలను విశ్లేషించుకుంటే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లోక్‌సభ స్థానాలు దక్కుతాయన్న ఆశలు పెరిగాయి. అయితే ఓడిన ప్రముఖులే పోటీలో ముందుంటున్నారు. దీంతో ఇంతకాలం పోటీ చేయాలని భావిస్తున్న తదుపరి లీడర్లు ఇప్పుడు వీరి నిర్ణయంపై మండిపడుతున్నారు. గత ఫలితాలతో కాంగ్రెస్ బలంఆ ఉందని తేలింది. బిఆర్ఎస్ నుంచి పోటీ నామమాత్రం కావడంతో కాంగ్రెస్‌లో గెలుస్తామన్న ధీమాతో పావులు కదుపుతున్నారు. ఇకపోతే ఖమ్మం లోక్‌సభ స్థానానికి బాగా పోటీ ఉంది. ఇక్కడ రేణుకాచౌదరి మళ్లీ బరిలోకి దిగాలని చూస్తున్నారు. అధిష్టానం వద్ద ఆమెకున్న పలుకుబడి, సామాజికవర్గ సమీకరణాల నేపథ్యంలో ఆమె పోటీకి సై అంటున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఈసారి గట్టి పోటీ ఉంది. కాంగ్రెస్ అత్యధిక స్థానాలు దక్కించుకున్న పూర్వపు ఖమ్మం జిల్లా టికెట్‌పై కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, మరికొందరు నేతలు దృష్టి సారించారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి కూడా ఖమ్మంపై పట్టుదలగా ఉన్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సర్వేల ద్వారా బలమైన అభ్యర్థులను గుర్తించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కూడా ఆచితూచి వ్యవహరించబోతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతలు కొందరు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే రేణుకా చౌదరి ఇటీవల కొంత క్రియాశీలకంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. బలమైన అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాలని కాంగ్రెస్ కూడా పట్టుదలతో ఉంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే లక్ష్యంతో పార్టీ కూడా మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మొత్తంగా భట్టి విక్రమార్క సతీమణి కూడా బరిలోకి వచ్చారు.

# రైతు బంధు ఇంకెప్పుడు?..

హైదరాబాద్, 'అది యాసంగి సీజన్. రైతులు నాట్లు వేయడం కూడా ప్రారంభించలేదు. అప్పుడప్పుడే పొలంలోకి దిగి దుక్కులు దున్నుతున్నారు. జేబులో ఉన్న ఫోన్‌కు టింగ్ టింగ్ అని మెసేజ్ వచ్చింది. ఏంటని చూస్తే రైతుబంధు పెట్టుబడి సాయం డబ్బులు..' ఇదీ అన్న యాసంగి సీజన్‌లో ప్రభుత్వం జమ చేసిన తీరు. సకాలంలో పెట్టుబడి సాయం అందడంతో సంతోషంగా సాగు పనులు చేసుకున్నారు. కానీ ఈ సారి పరిస్థితి తారుమారైంది. యాసంగి సీజన్ సగం ముగిసినా, పొలం పనులు పూర్తయినా, ఎండాకాలం సమీపిస్తున్నా ఇంకా రైతుబంధు డబ్బులు జమ కాలేదు. జిల్లాలో సగం చెల్లింపులు కూడా కాలేదు. దాంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు పథకం తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఏటా రెండు సార్లు ఎకరాకు రూ. 5వేల చొప్పున పెట్టుబడి సాయం డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుంది. ఎకరా నుంచి మొదలుకొని అర్హులు అందరికీ ఇచ్చేది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏటా ఎకరాకు రూ. 15వేల సాయం హామీ ఇచ్చింది. ఇంకా కౌలు రైతులకు కూడా వర్తింపజేస్తామని వాగ్దానం చేసింది. అది డిసెంబర్ 9వ తేదీన ప్రకటించబడింది. కానీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సీజన్‌కు ఏటా రూ. 5వేలు జమ చేసినట్లే ప్రకటించారు. కొత్త నిబంధనలు రూపొందించలేదనే సాకుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధును అమలు చేసింది. ఇప్పుడు పాత పద్ధతి ప్రకారం ఇచ్చే డబ్బులు కూడా ఇవ్వడం లేదు.

సగం కూడా చెల్లించలే..

ఈ సీజన్‌లో జిల్లాలో 2,71,590 మందికి రైతుబంధు పెట్టుబడి సాయం అందించాల్సి ఉంది. ఇందుకు రూ. 304 కోట్లు అవసరం కానున్నాయి. గతంలో మాదిరిగానే చిన్న, సన్నకారులకు ప్రాధాన్యత ఇస్తారని, దశల వారీగా మిగిలినవారికీ అందిస్తారని తెలిపారు. జిల్లాలో 13వ తేదీ నుంచి ఖాతాల్లో పెట్టుబడి సాయం జమం చేయడం. ఇంత వరకు బాగానే ఉన్నా డబ్బులు మాత్రం రైతుల ఖాతాల్లో వేయడం లేదు. ఇప్పటి వరకు జిల్లాలో 1,81,063 మంది రైతులకు రూ. 112,10,67,414 మాత్రమే అకౌంట్లలో డిపాజిట్ అయ్యాయి. ఇంకా 90,524 మందికి రూ. 192,67,78,376 డబ్బులు చెల్లించాల్సి ఉంది. ఇవి కూడా ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితి.

సాగు పనులు చేశా..!

పలు చోట్ల యాసంగి సాగు పనులు పూర్తయ్యాయి. ఈసారి 2,61,105 ఎకరాల్లో పంటల సాగుకు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. నెలన్నర రోజులుగా సాగు పనుల్లో రైతులు బిజీ అయ్యారు. పొలాల్లో దుక్కులు దున్నుతున్నారు.

కూలీలను రప్పించి నాట్లు వేయించారు. 2.71లక్షల ఎకరాల్లోనే పంటలు సాగు చేయగా, ఇందులో 2.70 లక్షల ఎకరాల్లో వరి పంట వేశారు. ప్రస్తుతం రైతులు యూరియా, మందులు చల్లుతున్నారు.


# తెలంగాణలో బలమైన శక్తిగా ఎదగనున్న ఆమ్ ఆద్మీ పార్టీ



హైదరాబాద్ : దేశమంతటా వేగంగా విస్తరిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ. అంతే వేగంగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ నిర్మాణం, విస్తరణ కోసం ఆప్ నేతలు తమ దృష్టిని కేంద్రీకరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ నూతన ఇంఛార్జ్, ఎంఎల్ఎ దిలీప్ పాండే పార్టీ రాష్ట్ర నేతలను వివరించారు. తెలంగాణాలో ఆప్ ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు కృషి చేసేందుకు. ఢిల్లీలోని కేంద్ర ఆప్ ఆదివారం ఆప్ నూతన తెలంగాణ ఇంచాజ్, ఎమ్మెల్యే దిలీప్ పాండే ను ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ లు కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ లో ఉన్న ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు కార్యక్రమాలపై చేర్చబడ్డాయి. ఆప్ తెలంగాణ కమిటీ సంస్థ కార్యకలాపాలు, ఆందోళన కార్యక్రమాల గురించి అతనికి డాక్టర్ దిడ్డి సుధాకర్, బుర్ర రాము గౌడ్ లు వివరించారు. దిలీప్ పాండే మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ 'ప్రజల ఆధారిత' ఆందోళన కార్యక్రమాలను ప్రశంసించారు. తెలంగాణాలో ఆప్ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. పార్లమెంటు, అసెంబ్లీలకు పోటీ చేయడానికి ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ఉండాలని, వార్డులు, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, భవనాలు వంటి వాటిని గెలిస్తేనే అరవింద్ కేజ్రీవాల్‌కు, కేంద్ర నాయకత్వానికి 'తెలంగాణ ఆప్' మీద నమ్మకం కుదురుతుంది. అందువల్ల వాటి మీద దృష్టి పెట్టాలని నిర్ణయించారు. తెలంగాణాలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, రైతు రుణాలపై ప్రజలకు చేసిన వాగ్దానాలపై మన గళం వినిపించాలని, అమలుకాని హామీలపై ఉద్యమించాలని, తాను త్వరలో తెలంగాణ రాష్ట్రానికి వస్తానని అంతకుముందు 'జూమ్' ద్వారా అందరితో మాట్లాడతానని దిలీప్ పాండే అన్నారు.

# ఉరుముతున్న నిరుద్యోగం

న్యూఢిల్లీ,ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నా ఉరుముతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేకపోతున్నాయి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తవుతాయి. స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5 వ స్థానంలో వున్న ఆర్థిక వ్యవస్థను వచ్చే 24 ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో 3 వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పుకొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏ మేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న. నిరుద్యోగ సమస్య తీవ్రత దృష్ట్యా పాలస్తీనా వివాదంలో ఇస్లామిక్ దేశాలతో పోరాడుతున్నఇజ్రాయెల్ దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా నిర్మాణ రంగంలోకి పని చేయడానికి భారత యువత ఎగబడటం చూస్తే నిరుద్యోగ పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో పని చేయడానికి 10 వేల మందికి పైగా ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు, కార్పెంటర్లు, పెయింటర్ల వంటి వివిధ వృత్తులవారు అవసరం కాగా, ఆ పనుల్లో చేరడానికి తొలుత 25 కోట్ల జనాభా గల అతి పెద్ద రాష్ట్రం యుపి, హర్యానా యువకులు ఎగబడ్డారు. కాగా ఇజ్రాయెల్‌తో స్నేహ సుహృద్భావ సంబంధాలు నెరపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చొరవ తీసుకుని బిజెపి ఏలుబడిలోని యుపి, హర్యానాలో కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో ఇజ్రాయెల్‌కు తమ సహకారాన్ని అందించింది. పాలస్తీనా సంఘర్షణలో ఇస్లామిక్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం బాంబు, క్షిపణి దాడులకు దిగడంతో అక్కడ భీతావహ పరిస్థితులు నెలకొన్నా అక్కడ పని చేయడానికి మన నిరుద్యోగ యువత పోటీపడుతున్నది. ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.1.40 లక్షల జీతం, రూ. 4 వేల వరకు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎంపిక జరుగుతున్న చోట్ల తొక్కిసలాట జరుగుతున్నది. ఆకలితో మరణించడం కంటే పనిచేస్తూ ప్రాణాలు పోగొట్టుకోవడానికి యువత సిద్ధపడటం నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం.వివిధ దేశాలలో నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటంతో బతుకు కోసం ఆ దేశాలకు తరలి వెళ్ళడానికి యువత పోటీపడుతున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు గల్ఫ్, తదితర దేశాలలో పని చేస్తూ తమ కుటుంబాలకు వేల కోట్ల రూపాయలు పంపి ఆదుకుంటున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేకే యువత విదేశాల బాట పడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 2014లో అధికారంలోకి రావడానికి ముందు బిజెపి తమ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. అయితే వాస్తవంగా జరిగింది వేరు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కన్సల్టెన్సీలకు వేల కొద్దీ డబ్బు చెల్లించి మన యువత విదేశాలకు తరలి వెళుతున్నారు. ధనదాహంతో కొన్ని కన్సల్టెన్సీలు అవకాశాలు లేని దేశాలకు కూడా యువతను పంపడం, అక్కడికి చేరాక వారు అష్టకష్టాలు పడటం తెలిసిందే. కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లినవారికి సైతం తగిన ఉద్యోగాలు లభించక అర్ధాకలితో అలమటిస్తూ,అప్పుల పాలై మళ్లీ స్వస్థలాలకు తిరిగి వస్తున్నవారు గణనీయంగా ఉన్నారు. 2022 అక్టోబర్ -2023 సెప్టెంబర్ మధ్య అమెరికాలో అక్రమంగా ప్రవేశించిన 96,917 మందిని గుర్తించి పట్టుకున్నట్లు అమెరికన్ కస్టమ్స్, సరిహద్దు భద్రతాదళం గణాంకాలు ఘోషిస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఇది ఉద్యోగ, ఉపాధి కల్పించలేని అభివృద్ధిగా మిగిలిపోతున్నది. 2024- 25లో మన దేశం 7.3% అభివృద్ధి సాధించగలదని ఇటీవల తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కోట్లాది యువతకు, శ్రామికులకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు కల్పించలేనిదిగా నిలవనుంది. నిరుపేదలు ఏ పని దొరికితే ఆ పనికి వెళుతూ జీవితాలు వెళ్ళదీస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత మాత్రం తమ అర్హతలకు అనుగుణమైన ఉద్యోగాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పనిచేసే వయసు గల యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే అది వారిలో నైరాశ్యానికి , అశాంతికి దారితీసే ప్రమాదముంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితం సైన్యంలో చేరదలచిన యువతకు అగ్నిపథ్ పథకాన్ని ప్రకటించగా వేలాది మంది యువత ముందుకొచ్చారు. మామూలు సైన్యంలో ఇచ్చే జీత భత్యాలు,పింఛను వీరికిరావు. బిజెపి ప్రభుత్వం ఎక్కువగా వాణిజ్య, పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నందున, అగ్నిపథ్‌లో శిక్షణ పొందినవారు ఐదేళ్ళ తర్వాత పరిశ్రమల వారికి రక్షకులుగా పని చేయాల్సి ఉంటుంది. 13 కోట్ల జనాభా గల పెద్ద రాష్ట్రంలో పరిమితమైన రైల్వే ఉద్యోగాలకోసం యువత ఎగబడడంతో అది హింసాకాండకు దారి తీసింది. ఆరేళ్ల క్రితం 35 వేల ఉద్యోగాల కోసం ప్రకటన రాగా కోటి మంది దరఖాస్తు చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఆందోళనలకు దారి తీసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 368 బంట్రోతు ఉద్యోగాలకు ప్రకటన చేయగా పిహెచ్‌డిలు, పోస్టు గ్రాడ్యుయేట్లు సహా 23 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి. దేశంలో మొత్తం నిరుద్యోగిత రేటు 6.6%. నగరాలు,



పట్టణాలలో 15- 19 ఏళ్ల ఉద్యోగార్థులు రేటు అంతకు 3 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు 2023 జులై సెప్టెంబర్ గణాంకాలు ఘోషిస్తున్నాయి. నిరుద్యోగ సైన్యం నానాటికీ పెరిగిపోతుండడం అనేక సమస్యలకు దారితీస్తున్నది. 2014లో యువత కోటి ఆశలతో కమలం పార్టీకి ఓటేయడంతో నరేంద్ర మోడీ ప్రధానిగా కేంద్రంలో కమలనాథులు అధికారంలోకి వచ్చారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం మోడీ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం కావాలి. అయితే అరకొర చర్యలు తప్పితే మోడీ ప్రభుత్వం ఈ రంగంలో పెద్దగా పురోగతి సాధించలేదు. ఉద్యోగాలు కల్పించినా కొన్ని అసంఘటిత రంగంలో పట్టణాలు, నగరాలలో అసంఘటిత రంగంలో రోజువారీ కూలీ పనులే, మహిళలే అధికం. 2019 -20లో 22 శాతంగా ఉన్న ఈ పనులు 2022 -23లో 24 శాతానికి పెరిగినట్లు పరిశీలనలో తేలింది. ఇవి హెల్పర్లు, గృహ పరిశ్రమలకు చెందినవే. పట్టణ యువత నైరాశ్యంతో ఉద్యోగాల కోసం వెదకడం మానేసినట్లు తేలింది. 2023 జులై సెప్టెంబర్‌లో ఉద్యోగుల చేరిక తగ్గింది. మూడు నెలల్లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంటి తుడుపుగా కొన్ని ఉద్యోగ నియామకాలు చేపట్టాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల డిఎస్‌సి ద్వారా నియామకాలను ప్రకటించింది. 2023 జులై నాటికి నిరుద్యోగిత రేటు 7.95 శాతంగా ఉన్నట్లు సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఇండస్ట్రీ వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం 2015 నుండి ఇప్పటి వరకు 36,643 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసినట్లు ఆర్‌టిఐ ద్వారా సమాచారం లభించింది. మధ్యలో ప్రశ్నాపత్రాలు లీకై కొన్ని పరీక్షల రద్దుకు, ఉద్యోగాలు రావనే నిరాశతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడటం శోచనీయం. రేవంత్ రెడ్డి సిఎంగా కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దాదాపు 2 లక్షల పోస్టులకు దశలవారీగా నియామక ప్రక్రియ చేపట్టడం యువతకు ఆశాకిరణంగా కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వ 31 విభాగాల్లో మంజూరైన పోస్టులు 4,91,304. ప్రస్తుతం 3 లక్షల ఉద్యోగులు మాత్రమే పని చేస్తున్నారు. స్కూలు విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ, పోలీసు, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలలో దాదాపు 77% మంది పని చేస్తున్నారు. స్కూలు విద్యశాఖలో మంజూరైన పోస్టులు 1,37,651 కాగా, ప్రస్తుతం 1,13,853 మంది మాత్రమే పని చేస్తున్నారు. పోలీసు శాఖలో మంజూరైన పోస్టులు 98,384 కాగా, ప్రస్తుతం 61,212 మంది మాత్రమే పని చేస్తున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో మంజూరైన పోస్టులు 52,906 కాగా, ప్రస్తుతం 22,336 మంది పని చేస్తున్నారు. కాగా నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో 9 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చినట్లు, అదే మోడీ ప్రభుత్వం సాధించిన ఘన విజయమని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ అభివర్ణించారు. కానీ యుపిఎ పదేళ్ల పాలనలో ఇచ్చినది 6 లక్షల ఉద్యోగాలేనని కేంద్ర మంత్రి అంటున్నారు. యుపిఎస్‌సి ద్వారా మోడీ ప్రభుత్వం 50,906 ఉద్యోగ నియామకాలు చేయగా, యుపిఎ హయాంలో ఇచ్చింది.45,431 ఉద్యోగాలేనని, ప్రస్తుత సిబ్బందికి భారీగా ప్రమోషన్లు కల్పించామని మంత్రి చెప్పారు. భారత ప్రభుత్వంలో మంజూరైన పోస్టులు 40 లక్షలు కాగా, ప్రస్తుతం 30 లక్షల ఉద్యోగులే పని చేస్తున్నారు. సివిల్ సర్వీసులలో 1,365 ఐఎఎస్, 703 ఐపిఎస్, 1042 ఇండియన్ ఫారెస్ట్ పోస్టులు, ఐఆర్ఎస్ పోస్టులు 301 ఖాళీగా వున్నాయి. హెూం శాఖలో 1,14,245, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, ఢిల్లీ పోలీసు శాఖలలో గ్రూప్ ఎ పోస్టులు 3,075, గ్రూప్ బి పోస్టులు 15,861 పోస్టులు, గ్రూప్ సి లో 95,309 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైల్వేలో 2.63 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా, ఇటీవల పలు దఫాలుగా 1.39 లక్షల పోస్టులు భర్తీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 8 లక్షల ఉద్యోగులు ఉన్నారు. వారిలో 5.6 లక్షల రెగ్యులర్, 1.3 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయాలలో పని చేస్తున్నారు. 2 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్నారు. యుపిలో 27 లక్షల ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లు, మహారాష్ట్రలో 17 లక్షలు, తమిళనాడులో 16 లక్షల ఉద్యోగులు, పెన్షనర్లు వున్నారు. బీహార్, రాజస్థాన్, జార?ండ్, ఢిల్లీ రాష్ట్రాలలో నిరుద్యోగులు అధికం. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఖాళీలు భర్తీ చేస్తే నిరుద్యోగులకు కొంతైనా ఊరట కలుగుతుంది. నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తే మరి కొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా సత్వర చర్యలు చేపట్టాలి.

# రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు

అమరావతి, పొత్తులపై జనసేన కీలక ప్రకటన జారీ చేసింది. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు ఉంటాయని స్పష్టం చేసింది. పొత్తులపై స్పష్టత ఇస్తూ పవన్ కళ్యాణ్ పేరుతో జనసేన అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా వ్యాఖ్యానాలు వద్దని, జనసైనికులందరూ సంయమనం పాటించాలని సూచించింది. ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయని, పార్టీ నేతలు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని తెలిపింది. పొత్తుకు విఘాతం కలిగించాలని ఎవరూ ప్రయత్నించినా వారిని ప్రజలు గమనించకమానరని, ప్రజలు స్థిరత్వాన్ని కాంక్షిస్తున్నారని జనసేన తెలిపింది. ఈ సమయంలో పార్టీ శ్రేణులందరూ అప్రమత్తంగా ఉండటం అవశ్యం అని సూచనలు చేసింది. జనహితానికి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జనసేన పార్టీ ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని, విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏపీ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పొత్తుల దిశగా ముందుకెళ్తున్నామని జనసేన పేర్కొంది. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నమైన అభిప్రాయాలు ప్రచారం చేయవద్దని, ఇటువంటి ప్రకటనల వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించినవారు అవుతారని జనసేన హెచ్చరించింది. పొత్తులకు సంబంధించి అభిప్రాయాలు, సందేహాలు ఏమైనా ఉంటే జనసేన రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ దృష్టికి తీసుకుని రావొచ్చని, తద్వారా మీ ఆలోచనలు, భావోద్వేగాలు పార్టీకి చేరుతాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా ప్రకటనలు చేసే నాయకుల నుంచి వివరణ తీసుకోవాల్సిందిగా ఇప్పటికే కేంద్ర కార్యాలయానికి స్పష్టత ఇచ్చానన్నారు. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు ఖాయమైందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పవన్ ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం. ఏపీలో ఎన్నికలకు మరో రెండు నెలలు మాత్రమే సమయం ఉండటంతో పొత్తులు తెరపైకి వచ్చాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన పొత్తులో ముందుకెళ్తున్నాయి. ఇరు పార్టీలు సీట్ల సర్దుబాటుపై ఒక అవగాహనికి కూడా వచ్చాయి. ఇప్పటికే పలుమార్లు చంద్రబాబు, పవన్ సమావేశమై ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలనే దానిపై క్లారిటీకి వచ్చారు. జనసేన 30 స్థానాల్లోపు అసెంబ్లీ సీట్లు, మూడు ఎంపీ సీట్లను తీసుకోనుందని వార్తలొచ్చాయి. త్వరలోనే టీడీపీ, జనసేన కలిసి అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తాయనే ప్రచారం కూడా జరిగింది. కానీ అనూహ్యంగా బీజేపీ కూడా పొత్తులోకి వచ్చేందుకు రెడీ అయింది. టీడీపీ అధినేత చంద్రబాబును కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఢిల్లీకి పిలిచి పొత్తులపై మాట్లాడారు. బీజేపీతో పొత్తుకు చంద్రబాబు కూడా సిద్ధంగా ఉన్నారు. దీంతో బీజేపీతో పొత్తుతో పాటు సీట్లు సర్దుబాటుపై కూడా అమిత్ షా, జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చించినట్లు వార్తలొచ్చాయి. బీజేపీ 8 అసెంబ్లీ, మూడు ఎంపీ సీట్లు ఇచ్చేందుకు చంద్రబాబు అంగీకారం తెలిపినట్లు వార్తలు బయటకొచ్చాయి. త్వరలోనే బీజేపీతో పొత్తుపై అధికారిక ప్రకటన వస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. త్వరలోనే పవన్ కళ్యాణ్ కూడా ఢిల్లీ పర్యటనకు వెళ్లే అవకాశముంది. అమిత్ షా, నడ్డాతో పవన్ భేటీ కానున్నారు. ఈ క్రమంలో పొత్తులపై చర్చలు జరుగుతున్నట్లు పవన్ ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

# మారుతున్న సమీకరణాలు

హైదరాబాద్,లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్‌లోకి వలసల జోరు కొనసాగుతోంది. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినా... మర్యాద పూర్వకమేనంటూ దాట వేశారు. మరోవైపు అధికార పార్టీలోకి 20మంది ఎమ్మెల్యేలు చేరుతా రంటూ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్లుగా పలువురు నేతలు చేరుతూనే ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి సొంత జిల్లాకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమయ్యింది. ముఖ్యమంత్రిని కలిసి సంసిద్ధత వ్యక్తం చేశారు. వారం రోజుల్లో వారు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది... ÷ుజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరంటారు. వికారాబాద్ జిల్లా రాజకీయాలను ఒకపక్క రేవంత్‌రెడ్డి, మరోపక్క పట్నం మహేందర్‌రెడ్డి శాసించారు. 2018 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధిష్ఠానం అప్పటి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అప్పుడు ఆయన తన సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డిని రంగంలోకి దింపి....తన అనుభవాన్ని, అధికారాన్ని ఉపయోగించి రేవంత్‌రెడ్డిని సొంత నియోజకవర్గంలో తొలిసారి ఓటమిపాలు చేశారు. ఆ తర్వాత ఆయన మల్కాజ్‌గిరి ఎంపీగా గెలవడం, పీసీసీ అధ్యక్షుడితో పాటు ఒంటిచేత్తో శాససభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి సమక్షంలో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరనున్నారు. మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితోపాటు ఆయన సతీమణి, వికారాబాద్ జిల్లాపరిషత్ ఛైర్మన్ సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అంగీకారం తెలిపారు. మహేందర్‌రెడ్డితో పాటు తాను, అనుచరగణంతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సునీతారెడ్డి ముందుగానే తెలపగా.... సీఎంను కలవడంతో వారు చేరిక ఖాయమని తేలిపోయింది. వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. డిల్లీ వెళ్లి మల్లికార్జునఖర్గే సమావేశంలో చేరాలా లేక...కొండగల్ లో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభలో చేరాలా అన్నదానిపై త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందే వీరు కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావించినా... బీఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తమైంది. మహేందర్‌రెడ్డికి అప్పటికప్పుడు మంత్రిపదవి ఇచ్చి కాస్త చల్లబరిచారు. శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర ఓటమితో ఇప్పుడు వారు కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. మహేందర్‌రెడ్డి మద్దతుదారులు ఇప్పటికే చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు రవి గౌడ్, కరణం పురుషోత్తంరావ్ తదితరులు పట్నం వెంట వెళ్లనున్నారు. వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సునీతారెడ్డి చేవెళ్ల(అఅ।ల్గ౹÷÷జీ) ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతోనే వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలసి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్ మహేందర్‌రెడ్డి ఆశించగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి బీఆర్ఎస్ కేటాయించింది. దీంతోపాటు మరో నేత మెతుకు ఆనంద్‌తో నెలకొన్న విభేదాల కారణంగానే మహేందర్‌రెడ్డి దంపతులు బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు తెలిసింది. వీరితోపాటు పలువురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు సమాచారం. మహేందర్‌రెడ్డి సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డి మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉండనున్నారు. వారు కనీసం తనకు మాట మాత్రం కూడా చెప్పలేదన్నారు. శాసనసభ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో చేరదామమని వారు ప్రపోజల్ పెట్టినా....తానే వారించానన్నారు. ఇప్పుడు వారు ఇష్టపూర్వకంగానే కాంగ్రెస్‌లో చేరారని నరేందర్‌రెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ఎవరి ఇష్టం వారిదన్న నరేందర్‌రెడ్డి......తాను మాత్రం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానన్నారు.

# జగన్ గెలుపుపై... కేసీఆర్ కూ నమ్మకం లేదా?



అమరావతి,ఏపీ సీఎం అవుతా జగన్ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రి అన్న నమ్మకం అందరిలోనూ కనుమరుగౌతోంది. ప్రజలు, ప్రతిపక్షాలు, ఆఖరికి సొంత పార్టీ క్యాడర్ కూడా జగన్ ఓటమి ఖాయమన్న నిర్ణయానికి వచ్చేసినట్లు తెలుస్తోంది. చివరాఖరికి జగన్ కు అత్యంత విశ్వసనీయ రాజకీయ మిత్రుడిగా గుర్తింపు పొందిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా జగన్ లో నమ్మకం కోల్పోయారు. ఇటీవలి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేసీఆర్ విజయానికి దోహదపడేందుకు సాగర్ జలాల వివాదాన్ని అసందర్భంగా తెరమీదకు తీసుకొచ్చి నవ్వుల పాలయ్యారన్న కనీస అభిమానం కూడా కేసీఆర్ కు ఇప్పుడు జగన్ మీద లేకుండా పోయింది. 2019 ఎన్నికలలో జగన్ పార్టీకి విజయం దక్కడం కోసం కేసీఆర్ చేసిన సహాయానికి కృతజ్ఞతగా కేసీఆర్ మడిచి మూలన పడేసిన తెలంగాణ సెంటిమెంటును బయటకు తీసి రగిల్చేందుకు ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో జగన్ తనకు చేతనైనంతగా చేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఆ ఎన్నికలలో బీఆర్ఎస్ పరాజయం పాలైంది. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఆ తరువాత కూడా జగన్ పట్ల తన అభిమానాన్ని ఇసుమంతైనా దాచుకోలేదు. కేసీఆర్ ఫామ్ హౌస్ లో జారిపడి యశోద ఆస్పత్రిలో తుంటి ఎముకకు శస్త్ర చికిత్స చేసి చికిత్స పొందుతున్న సమయంలో హైదరాబాద్ వెళ్లి ఆయనను పరామర్శించి వచ్చారు జగన్. కేసీఆర్ ను పరామర్శించేందుకు సమయం చిక్కిన జగన్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి అభినందనలు తెలియజేయడానికి కానీ, కనీసం సామాజిక మాధ్యమాల ద్వారానైనా విశేషాలు చెప్పడానికి కానీ సమయం చిక్కలేదు. మనసు రాలేదు. జగన్, కేసీఆర్ మధ్య రాజకీయ స్నేహం అంత చిక్కటిది మరి. అయితే ఇప్పుడు కేసీఆర్ కు ఏపీలో జగన్ పార్టీ విజయం సాధించి మరోసారి అధికారాన్ని చేజిక్కించుకుంటుందన్న నమ్మకం పూర్తిగా పోయింది. అందుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇరుకున పెట్టేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలలో జగన్ ను విశ్వాసం లోకి తీసుకోలేదు. రేవంత్ ను ఇబ్బంది పెట్టడానికి కేసీఆర్ ప్రయత్నాలకూ జగన్ ను విశ్వాసంలోకి తీసుకోకపోవడానికీ సంబంధం ఏమిటంటారా? అక్కడికే వస్తున్నాం. రేవంత్ పై ఉన్న ఓటుకు నోటు కేసు విషయంలో రేవంత్ ను ఇబ్బంది పెట్టే ఉద్దేశంతో ఈ కేసు దర్యాప్తును తెలంగాణ నుంచి బదిలీ చేయాలంటూ కేసీఆర్ కు అత్యంత నమ్మకస్తుడైన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన కేసును సాటి తెలుగు రాష్ట్రమైన ఏపీకి కానీ, పొరుగున ఉన్న కర్ణాటకకు కానీ బదిలీ చేయాలని కోరలేదు. ఎందుకంటే కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఉంది. ఇక ఏపీలో వచ్చే ఎన్నికల్లో జగన్ మరో సారి అధికారంలోకి వస్తారన్న నమ్మకం కేసీఆర్ లో లేదు. అందుకే ఈ కేసును కాంగ్రెస్సేతర సర్కార్ కొలువుదీరి ఉన్న మహారాష్ట్రకు బదిలీ చేయాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్ వేశారు. నిజంగా ఏపీలో మరోసారి జగన్ సర్కార్ అధికారంలోకి వస్తుందన్న నమ్మకం ఏ మూలనైనా కేసీఆర్ లో ఉండి ఉంటే.. రేవంత్ ను ఇరుకున పెట్టడానికి కేసును ఏపీకి బదిలీ చేయాలనే జగదీశ్ రెడ్డి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఉండటం, రేవంత్ రెడ్డిగా ఉండటం వల్ల ఆయన ఈ కేసు దర్యాప్తును ముఖ్యమంత్రి ప్రభావితం చేసే అవకాశాలున్నాయ జగదీశ్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. మామూలుగా ఏపీలో జగన్ కు విజయావకాశాలు లేశమాత్రమైనా ఉండి ఉంటే రేవంత్ రెడ్డిపై ఉన్న ఓటుకు నోటు కేసును ఏపీకి బదిలీ చేయమనే జగదీశ్ రెడ్డి కోరి ఉండేవారనీ, ఆ నమ్మకం లేకపోవడం వల్లే కేసు దర్యాప్తును మహారాష్ట్రకు మార్చాలని కోరారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. జగదీశ్ రెడ్డి పిటిషన్ పై జస్టిస్ బీఆర్ గవాయ్,జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారణ జరపనుంది.

# బీఆర్ ఎస్ హయాంలో అవినీతిపై రేవంత్ వార్..

హైదరాబాద్, గులాబీ బాస్ కేసీఆర్ ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జాతీయ స్థాయిలో పార్టీని విస్తరించాలని టీఆర్ ఎస్ పేరును కాస్తా బీఆర్ ఎస్‌గా మార్చిన కేసీఆర్‌కు తెలంగాణ ఓటర్లు గట్టి షాకిచ్చి అధికారాన్ని దూరం చేశారు. ప్రస్తుతం అటు చక్రం తిప్పుడేమో కానీ, రాష్ట్రంలో తన వర్గీయులను కాపాడుకొనేందుకు పడరానిపాట్లు పడాల్సి పరిస్థితి ఏర్పడింది. బీఆర్ ఎస్ హయాంలో కేసీఆర్ ఆధ్వర్యంలో పలు ప్రాజెక్టుల నిర్మాణాలు జరిగాయి. వాటిలో ముఖ్యమైంది కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగింది. కానీ, కేసీఆర్ అధికారంలో ఉండటంతో కాంగ్రెస్ నేత లవి కేవలం ఆరోపణలు మాత్ర మేన ని కొట్టి పారేసారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో గత ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతికి పాల్పడింది. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని తేల్చేందుకు జ్యూడీషియల్, విజిలెన్స్ విచారణకు స్వాధీనం. అసెంబ్లీ సమావేశాల్లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల కోసం సిద్ధమైంది. సోమవారం అసెంబ్లీలో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనుంది. ఈ సందర్భంగా ప్రాజెక్టుల నిర్మాణాల్లో గత ప్రభుత్వం హయాంలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై సభలో చర్చించబడుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్ల క్ష్యంపై అధికార పక్షం అసెంబ్లీ వేదికగా బీఆర్ ఎస్ ను టార్గెట్ చేసేందుకు సిద్ధమైంది. ఇదిలా ఉంటే.. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ 13న మేడిగడ్డ పర్యాటనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. 119 మంది ఎమ్మెల్యేలతో పాటు శాసన మండలి సభ్యులను సైతం 13న ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ప్రాజెక్టు సందర్శనకు తీసుకెళ్తామని రేవంత్ చెప్పారు. బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ కూడా సందర్శనకు రావాలని, ఈ మేరకు కేసీఆర్ ను ఆహ్వానించాల ని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రేవంత్ సూచించారు. దీంతో, బీఆర్‌ఎస్ హయాంలో ప్రాజెక్టుల్లో జరిగిన ఎమ్మెల్యేలందరి సమక్షంలో ప్రజలకు వివరించేలా చేసేలా రేవంత్ ప్లాన్ చేసినట్లు అవినీతి ప్రమాదం. తాజా పరిణామాలపై బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్పందించారు.. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక మేడిగడ్డ మాత్రమే కుంగింద'ని, దాన్ని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నార'ని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్దది.. చూడాలనీ అనుకుంటే కాంగ్రెస్ నేతలు వెళ్లి చూడొచ్చని కేటీఆర్ అన్నారు. తద్వారా, ప్రాజెక్టు సందర్శనకు ప్రభుత్వం ఆహ్వానాన్ని బీఆర్ ఎస్ తిరస్కరించినట్లేనని చెప్పకనే చెప్పారు. కాక, ప్రాజెక్టులో చిన్న చిన్న లోపాలు ఉంటే ఎత్తిచూపాలని, అంతే



కానీ దాన్ని రాజకీయం కోసం వాడుకుంటున్నార' అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కేటీఆర్. కేటీఆర్ వ్యాఖ్యలను బట్టి చూస్తే.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీగా లొసుగులు ఉన్నాయని, అవినీతి జరిగిందని ఒప్పుకున్నట్లేనని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్టుల్లో అవినీతిని వెలికితీస్తూ బీఆర్ ఎస్ నేతలను ఆందోళనకు గురిచేస్తున్న రేవంత్.. తాజాగా మరో బాంబు పేల్చారు. సెక్రటేరియట్, అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలో అవినీతిపై విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తానికి, బీఆర్ ఎస్ హయాంలో జరిగిన ప్రాజెక్టులు, ఇతర నిర్మాణాలపై అవినీతి జరిగిందని నిర్ధారణకు వచ్చిన ప్రభుత్వం.. వాటిపైన విచారణ జరిపేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో బీఆర్ ఎస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరుకాకపోవటం కూడా బీఆర్ ఎస్ శ్రేణులను కలవరానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తింపు పొందుతున్నట్లు బీఆర్ ఎస్ హయాంలో అతిపెద్ద స్థాయిలో అవినీతి జరిగిందా? ఒక వేళ అదే జరిగితే అధికార పార్టీ నేతలను ఎదుర్కోవటం ఎలాఅనే ఆందోళనలో బీఆర్ ఎస్ ముఖ్యనేతల నుంచి ద్వితీయ శ్రేణి నేతల వరకు ఉన్నారు. అవినీతిని రేవంత్ సర్కార్ ప్రస్తావిస్తే.. కౌంటర్‌గా.. కేసీఆర్ మాత్రం కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి రేవంత్ ప్రభుత్వం అప్పగించి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నదనీ, ప్రజల్లో బలంగా తీసుకెళ్లే లా ప్రయత్నం ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు నల్గొండ జిల్లాలో 13న బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభలో కేసీఆర్ ఏం మాట్లాడతారు? రేవంత్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులపై చేస్తున్న వాదన'ల'కు ఏవిధంగా సమాధానం చెబుతార'నే అంశం తెలంగాణ ప్రజాల్లో ఆసక్తినిరేపుతోంది.

# హీమోఫిలీయా బాధితులకు.. ఉచితంగా ఇంజక్షన్లు పంపిణీ



హైదరాబాద్,హీమోఫిలియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా 10లక్షల విలువైన ఇంజిక్షన్‌లను పంపిణీ చేశారు. హీమోఫిలియాతో బాధపడుతూ త్వరలో వార్షిక పరీక్షలకు హాజరవుతున్న 37ఎస్ఎస్‌సీ, ఇంటర్ విద్యార్థులకు శరీరంలో అంతర్గతంగా జరిగే రక్తస్రావాన్ని నిలువరించేందుకు ముందు జాగ్రత్తగా ఫ్యాక్టర్ 8, 9 ఇంజిక్షన్ వేయించుకునేందుకు హీమోఫిలియా హైదరాబాద్ సోసైటీ, ఇంటాక్ ఫౌండేషన్ సంయుక్తంగా బాధితులకు అందించారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లోని లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో పెషెంట్ అసిస్టెంట్స్ కార్యక్రమాన్ని హీమోఫిలియా సోసైటీ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వ్యాధిగ్రస్త విద్యార్థులకు హాస్పిటల్ హీమోటాలజీ వైద్యనిపుణురాలు డాక్టర్ శ్రావ్య, సుష్మిత, హీమోఫిలియా హైదరాబాద్ సోసైటీ అధ్యక్ష,కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, సుభాష్ చంద్ర, ఇంటాక్ ఫౌండేషన్న ప్రతినిధి కరుణాకర్ ఉచిత ఇంజక్షన్‌లను అందించారు. హీమోఫిలియా వ్యాధి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సలపై వైద్యులు అవగాహన కల్పించారు.

# తీరుమారని బిఆర్ఎస్ నేతలు




హైదరాబాద్,అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం ద్వారా బిఆర్ఎస్ తన అహంభావాన్ని మరోమారు చాటుకుంది. కృష్ణా జలాల విషయంలో ఆ పార్టీ చేసిన వాదన పసలేనిది. గత పదేళ్ల పాలనలో అబద్ధాలు, అర్థఝుసత్యాలతో ప్రజలను మోసం చేశారు. తెలంగాణను దివాళా తీయిం చారు. ఓ నలుగురి కోసం మొత్తం తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టారు. అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారు. మేడిపండు చందంగా అభివృద్ధి డొల్ల అని తేలింది. అయినా బింకం చావలేదు. అహం వీడలేదు. అసెంబ్లీలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రెండు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్‌నామ్ చేయాలన్న వాదాన్ని పాటించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డా ..బంగారు తెలంగాణ.. కల సాకారం కాలేదు. తెలంగాణ ఏర్పడితే అంతా మంచే జరుగుతుందనుకున్న వారు మోసపోయారు. బలిదానాలు ఇచ్చిన వారి కుటుంబాల అతీగతీ లేదు. ప్రజలకు ఊరట దక్కలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఉపాధి కోసం ఎదురు చూసిన వారి కళ్లు కాయలు కాస్తున్నా పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమ జెండా మోసిన వారంతా దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ప్రగతి భవన్ సామాన్యులకు అందుబాటు లో లేకుండా చేశారు. నాటి సిఎం కెసిఆర్‌ను కలవాలనుకుంటే కుదరదని శిలాశాసనం రాసారు. గతంలో ఉమ్మడి ఎపిలో సిఎంలను కలవాలనుకుంటే ఇంతగా ఇబ్బంది ఉండేది కాదు. జెండాలు మోసిన జర్నలిస్టులు అధోగతి పాలయ్యారు. వారిని పురుగుల కన్నా హీనంగా చూసారు. ఏ పని చేసినా ఓట్లు రాబట్టుకునే ఆలోచనలో నాటి తెలంగాణ ప్రభుత్వం నడిచింది. దానినే బంగారు తెలంగాణ అంటూ ఊదరగొట్టారు. ప్రధానంగా ధరణిపై వచ్చిన ఆరోపణలను సరిదిద్దుకునే ప్రయత్నం చయకుండా ఎదురుదాడికి దిగారు. తప్పులు జరిగితే..ధరణి మొత్తం బాగాలేదని అంటున్నా రని ఎదురుదాడి చేసారు. అసెంబ్లీలో మంత్రులు దీనిపై వివరణ ఇచ్చి తప్పులు చెబితే ఒప్పుకోవడం కూడా చేతకావడం లేదు. సరిదిద్దుకుంటామని చెప్పలేకపోయారు. ఈ దశలో ఇప్పుడు రేవంత్ నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజాపాలన గత వైఫల్యాలను ఎత్తి చూపుతోంది. గతంలో ప్రజలు ఎలా ఉన్నారో ఎప్పుడూ ఆరా తీయలేదు. అరాచకాలు ఎందుకు జరుగుతున్నాయో కనుక్కోలేదు. ఎపిలోనూ గత ఐదేళ్లుగా జగన్ పాలన కూడా అలాగే సాగింది. ఒక్క అవకాశం అంటూ గద్దె నెక్కిన జగన్ పాలన ఎలా ఉందో ప్రపంచమంతా చూస్తోంది. అవినీతి కేసుల్లో కూరుకుపోయిన ఓ నేత ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎవరు రోడ్డెక్కినా పోలీసులు కేసులు పెడుతున్నారు. లోకేశ్ పాదయాత్రను అడుగడుగునా.. అడ్డుకున్నారు. అమరావతి పై కేంద్రం ప్రకటనతో కిమ్మనడం లేదు. వైఎస్ వివేకా హత్య కేసుపైనా పెదవివిప్పడం లేదు. ఈ సమస్యలను నిలదీయాల్సిన బాధ్యతను ఇప్పుడు షర్మిల చేపట్టారు. ఇకపోతే ఉమ్మడి ఎపిలో ఉన్న నీటి పంచాయితీలే మరింత ఎక్కువగా మళ్లీ మళ్లీ ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని, అవసరాలను క్యాష్ చేసుకోవడం నేటి రాజకీయంగా మారింది. ప్రజలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి లోపించంది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ప్రచారం చేసుకున్న షర్మిల ఇప్పుడు అన్న అక్రమాలను నిలదీస్తు న్నారు. నిజానికి ఎపిలో రాజన్నరాజ్యం నడవాలి. కానీ అక్కడంతా అరాచక రాజ్యం నడుస్తోంది. రాజధాని అన్నది లేకుండా...మూడు రాజధానులు ఉండాలన్న విపరీత ఆలోచనలు చేస్తున్న పాలకులు ఉన్నారు. రాజధాని లేకుండా రాజ్యం చేస్తున్నారు. అలా ఎందుకు చేస్తున్నారో షర్మిల ప్రశ్నించడంతో నేతలు ఉక్కిరికిబిక్కిరి అవుతున్నారు. మొత్తంగా తెలంగాణ మాదిరి ఎపిలోనూ మంచి జరగాలని కోరుకుంటున్నారు.

# ఎపిలో అస్పష్ట రాజకీయాలు..పొత్తులే లక్ష్యంగా బిజెపి, జనసేన,టిడిపి




అమరావతి, ఎపిలో అస్పష్ట రాజకీయాలు సాగుతున్నాయి. కులరాజకీయాలకు పావులు కదులుతున్నాయి. పొత్తులే లక్ష్యంగా బిజెపి, జనసేన,టిడిపి ఎత్తులు వేస్తున్నాయి. వైసిపి పాలనపైనా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఐదేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా కొనసాగింది. ఎపిలో వైకాపా అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో బటన్ నొక్కడం తప్ప మరో కార్యక్రమం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. వైకాపా పాలన కోసం కుటుంబ సభ్యులంతా పోరాడారు. అక్కడ జరిగిన ప్రచారంలో జయమ్మ, షర్మిల, భారతి కూడా పాల్గొన్నారు. ఎవరికి వారు జగన్‌ను అధికారంలోకి తీసుకుని రావడంలో తమవంతు పాత్ర పోషించారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ గద్దెనెక్కారు. అయితే ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత సిఎంగా జగన్ తన కుటుంబ సభ్యులను అధికార పరిధికి దూరం పెట్టారు. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ వదిలిన బాణంగా బయలుదేరారు. షర్మిల ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. ఆమె విమర్శలను తట్టుకోలేక పోతున్నారు. షర్మిల రాకతో ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ జవసత్వాలు నింపుకుంది. అందుకే ఎదురుదాడికిదిగుతున్నారు. ఇప్పటికే వైఎస్ అనుయాయులను కూడా దూరంగా పెట్టారు. గతంలో వైఎస్‌కు ఆత్మబంధువుగా కెవిపి రామచంద్రారవు, మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వారిని ముందునుంచే దూరం పెట్టారు. ఈ విషయంలో ఆయన తన తండ్రి వైఎస్‌ను ఆదర్శంగా తీసుకోలేదనే చెప్పాలి. నిజానికి జగన్ తలచుకుంటే షర్మిలకు, భారతిలకు పదవులు ఇవ్వడం పెద్ద లెక్క కాదు. కానీ అలా చేయలేదు. కెసిఆర్ తన కుటుంబ సభ్యులకు, బంధువులు అందరికీ పదవులు కట్టబెట్టి కుటుంబ పాలనకు తెరతీసారు. చంద్రబాబు కూడా లోకేశ్‌ను తీసుకుని వచ్చారు. జగన్ అలా చేయకుండా షర్మిలను దూరం పెట్టబడం వల్ల ఆమె ఇప్పుడు పిసిసి చీఫ్‌గా జగన్ అక్రమాలను నిలదీస్తున్నారు. పదవులే కావాలంటే ఇవ్వడం జగన్‌కు పెద్ద సమస్య కాదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గతంలోనే అన్నారు. అంటే షర్మిల నాయకత్వం కోరుకుంటున్నదని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. తనకు తిరుగులేని విధంగా కొనసాగాలని జగన్ భావించారు. అందుకే రాజకీయాల నుంచి, అధికార పరిధి నుంచి తల్లి జయమ్మను, చెల్లి షర్మిలను దూరం చేశారని అనుకోవాలి. మరోవైపు కాంగ్రెస్‌ను పునరుత్తేజపర్చ డానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. వామపక్షాలు అడ్రస్ లేకుండా పోయాయి. ముఖ్యమంత్రి జగన్ విషయంలోనే అసంతృప్తిగా వున్న కెవిపి కాంగ్రెస్‌లో వుంటూ చురుకైన రాజకీయాలకు ముందుకు వచ్చారు. ఉండవల్లి అడపాదడపా తన ఆలోచనలు బటయకు చెబుతున్నారు. దీనికితోడు ఎపిలో కుల రాజకీయాలు నడుస్తున్నాయి. రాజధాని లేదన్న భావన ప్రజల్లో బలంగానే ఉంది. ఈ క్రమంలో టిడిపి దూకుడు ప్రదర్శిస్తోంది. జనసేన మద్దతుతో అటు టిడిపి, ఇటు బిజెపి పట్టుదలగా ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో వీరంతా కలసి పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. బిజెపి కూడా పాదం మోపాలన్న తపనలో ఉంది. మొత్తంగా ఎపిలో రాజకీయాలు ఎవరికి అనుకూలమో..ఎవరికి ప్రతికూలమో తెలియని గందరగోళ పరిస్థితి ఉంది.

# నాడు మిత్రులు.. నేడు శత్రువులు..! బీజేపీ-అన్నాడీఎంకే మధ్య వార్..!

తమిళనాడు: తమిళనాడులో గతంలో మిత్రపక్షాలుగా కొనసాగుతున్న బీజేపీ, ఏఐఏడీఎంకే పార్టీలు ప్రస్తుతం దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రకు మద్దతు లభిస్తోంది. ఇది అన్నాడీఎంకే పార్టీకి మింగుడుపడడం లేదు. అన్నామలైపై ఆ పార్టీ విమర్శలకు దిగుతోంది. తమిళనాడు రాజకీయాల్లో బీజేపీ, ఏఐఏడీఎంకే పోరు కొనసాగుతున్నది. రెండు పార్టీల మధ్య పంచాయితీతో అధికార డీఎంకే కలిసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం డీఎంకే కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుగుతున్నాయి. దాంతో పాటు ఎన్నికల కోసం మేనిఫెస్టోను కూడా సిద్ధం చేస్తోంది. కాంగ్రెస్, విడుతలై చిరుతైగల్ కట్చి, వామపక్షాలతో పొత్తుకు డీఎంకే సిద్ధమైంది. దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం, పట్టాలి మక్కల్ కట్చి పార్టీలు పొత్తులపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. బీజేపీ, ఏఐఏడీఎంకే పార్టీలు సైతం కూటముల కోసం ప్రయత్నాలు జరుపుతున్నాయి. అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడయ్యాక అన్నాడీఎంకే నాయకత్వం ఈ పళనిస్వామి చేతుల్లోకి వెళ్లిన తర్వాత రెండు పార్టీల మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయి. రాష్ట్రంలోని మైనారిటీల ఓట్లను పొందేందుకు యూనిఫాం సివిల్ కోడ్ సహా కేంద్రం తీసుకున్న పలు నిర్ణయాలను పళనిస్వామి వ్యతిరేకిస్తూ వస్తున్నారు. దీనితో బీజేపీకి పళనస్వామి అంటే ఇష్టపడడం లేదు. అన్నాడీఎంకేలో మాజీ సీఎం ఓ పన్నీర్ సెల్వంకే బీజేపీ ప్రాధాన్యతనిస్తోంది. మరో వైపు బీజేపీ అంటేనే అన్నాడీఎంకే మండిపడుతున్నది. ఇందు కారణాలు కూడా లేకపోలేదు. ఇటీవల కాలంలో దాదాపు 12 మంది కీలక నేతలు బీజేపీలో చేరారు. ఇందులో మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నారు. వీరితో పాటు డీఎంకే, కాంగ్రెస్, డీఎండీకేలకు చెందిన ఒక్కో మాజీ ఎమ్మెల్యే కూడా బీజేపీలో చేరారు. అయితే, అన్నామలై, బీజేపీలపై అన్నాడీఎంకే మాజీ మంత్రి డీ జయకుమార్ విమర్శలు గుప్పించారు. బురదలో కప్పబడిన గుర్రం లాంటివాడని, దానిపై నీరు పడగానే.. అతని నిజ స్వరూపం



బయటకు వస్తుందంటూ. అన్నామలై రాజకీయ అనుభవం లేని వ్యక్తి అన్నారు. అయితే, డీఎంకే, ఏఐఏడీఎంకే అవినీతి, అరాచకాలను ప్రోత్సహిస్తున్నారని అన్నామలై ఆరోపిస్తున్నారు.

## సర్వజన ఆస్పత్రిలో వికటించిన ఇంజక్షన్

మచిలీపట్టణం, కృష్ణా జిల్లాలో గల మచిలీపట్నంలోని సర్వజన ప్రభుత్వ ఆస్పత్రి పిల్లల విభాగంలో ఇంజక్షన్ వికటించి ఏడుగురు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పిల్లల విభాగంలోని మొత్తం 15 మంది చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న చిన్నారులకు రోజూ మాదిరిగానే శుక్రవారం రాత్రి ఇంజక్షన్ చేశారు. ఇంజక్షన్ చేసిన అర గంట తర్వాత విపరీతమైన చలి, జ్వరం రావడాన్ని గమనించి వైద్యులు అప్రమత్తమయ్యారు. ఇంజక్షన్ చేసిన వారిలో ఏడుగురు పిల్లలకు అస్వస్థతగా ఉండడంతో వారిని ఇంటెన్సివ్ కేర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెబుతున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com